
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY



మేడ్చల్

బుధవారం 9 ఆగస్టు 2017 | 20



శామీర్‌పేట మండల సమగ్రాభివృద్ధికి రూ.120 కోట్ల నిధులు మంజూరు చేస్తున్నా.. మౌలిక వసతుల కల్పిస్తున్నాం.. గ్రామాల్లో విద్యార్థులు, రైతులు కథానాయకులుగా తయారుకావాలి. రాష్ట్రంలో కరెంటు పీడ పోయింది.. రానున్న రోజుల్లో అన్ని జిల్లాలకు 24 గంటల కరెంటు సరఫరా చేస్తాం. భూముల మ్యుటేషన్ అధికారం తహసీల్దార్లకే అప్పగించనున్నాం. నకిలీ పట్టాదారు పాసుపుస్తకాలను సృష్టించడానికి వీలులేకుండా కొత్త పద్ధతిలో పాసుపుస్తకాలను పంపిణీ చేస్తాం. రిజిస్ట్రేషన్ శాఖ ద్వారా రూపాయి లంచం లేకుండా రైతులకు కొరియర్ ద్వారా పాస్‌బుక్కులు ఇస్తాం. తెలంగాణను ప్రత్యేకంగా ఏర్పాటు చేస్తే బాగుపడు తామని ప్రతి వేదికపై వాదించా.. తెలంగాణ బంగారు చేపలాంటిది.. దాన్ని దోపిడీ చేస్తున్నారు -సీఎం కేసీఆర్

శామీర్‌పేట సమగ్ర అభివృద్ధికి

120 కోట్లు



- మండలంలోని గ్రామాలాభివృద్ధికి సీఎం వరాల జల్లు
- గ్రామాల్లో విద్యార్థులు, రైతులు కథానాయకులుగా తయారు కావాలి
- మన డబ్బును మనమే ఖర్చు చేసుకుందాం, ఆదాయం ఉంది, డబ్బు ఉంది
- వచ్చే ఏడు కచ్చితంగా మేడ్చల్‌లో చెరువులను గోదావరి జలాలతో నింపుతా
- 75 వేల ఎకరాలకు సాగునీరందిస్తా
- కరెంట్ పీడ పోయింది
- అవినీతి లేకుండా రెవెన్యూ ల్యాండ్ రికార్డ్స్ సెట్‌రైట్ చేయిస్తున్నా
- ఇంటింటికీ ఆరు మొక్కలు నాటిన వారికి రెండేసి పాడి గేదెలు
- ఎంసీ పల్లికి 50, లింగాపూర్ తండాకు 50 డబుల్‌బెడ్ రూమ్ ఇళ్లు
- తెలంగాణ యోధుడు కామిడి వీరారెడ్డి పేరిట ప్రభుత్వ ప్రజావైద్యశాల
- మంచి కలెక్టర్.. కష్ట, సుఖాలు తెలిసిన వ్యక్తి..
- మూడుచింతలపల్లి గ్రామసభలో సీఎం కేసీఆర్

20 లో

నిర్దేశించిన లక్ష్యాలను అధిగమించాలి

- నాటిన ప్రతి మొక్క సంరక్షణకు చర్యలు
- మిషన్ భగీరథతో ఇంటింటికి నీరందించాలి
- బతుకమ్మ చీరలను భద్రపరిచేందుకు అన్ని సౌకర్యాలున్న గోదాములను గుర్తించాలి
- వీడియో కాన్ఫరెన్స్‌లో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎస్పీ సింగ్



వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్ ఎంవీరెడ్డి, ఉన్నతాధి కారులు

3

బాలకార్మిక వ్యవస్థను అరికట్టేందుకు చర్యలు

- కార్మిక శాఖ జిల్లా సహాయ కమిషనర్ శ్యాంసుందర్‌రెడ్డి

వార్త 2 లో..

రేపు అల్బెండజోల్ మాత్రల పంపిణీ

- నులి పురుగుల నివారణకు చర్యలు
- జిల్లాలో 1 నుంచి 19 ఏళ్ల వారు 8,99,647 మందిగా గుర్తింపు

వివరాలు 7 లో..

చెరువులను తలపిస్తున్న రోడ్లు



అన్నోజిగూడ ఎన్టీపీసీ చౌరస్తా వద్ద వరద నీటిలో వాహనాల రాకపోకలు (ఫైల్)

- చిన్నపాటి వర్షానికే చెరువులను తలపిస్తున్న జాతీయ రహదారి
- కల్వర్టు పైపుల్లో చెత్తాచెదారం, మట్టితో నిండటం వల్లే రోడ్లపైకి నీరు
- అధికారులు ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుని మరమ్మతులు చేపట్టాలి

9 లో

ఆంధ్రజ్యోతి/ఇంటర్వ్యూ

బాలకార్మిక వ్యవస్థను

అరికట్టేందుకు చర్యలు

● మేడ్చల్ జిల్లా కార్మిక శాఖ

సహాయ కమిషనర్ శ్యాంసుందర్ రెడ్డి



కీసర రూరల్ : బాల కార్మిక వ్యవస్థను అరికట్టేందుకు జిల్లా యంత్రాంగం తగిన చర్యలు తీసుకుంటుంది. మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లాలో చేపట్టిన పలు కార్యక్రమాలపై కార్మికశాఖ సహాయ కమిషనర్ శ్యాం సుందర్‌రెడ్డి ఆంధ్రజ్యోతికి ప్రత్యేక ఇంటర్వ్యూ ఇచ్చారు. కార్మికులుగా కొనసాగుతున్న 14 సంవత్స రాలలోపు చిన్నారులకు విముక్తి కల్గిస్తున్నాం. అందుకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆపరేషన్ స్మైల్ కార్యక్రమాన్ని చేపడుతున్నాం. ఇందులో పోలీసుశాఖ, శిశు సంరక్షణ శాఖలను సమన్వయం చేసుకుని నిర్వర్తిస్తున్నాం. బాలలను కార్మికులుగా నియమించుకుని పనిచేయించుకుంటున్న యాజమాన్యాలపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటున్నాం. జరిమానాలు విధించడంతో పాటు, కేసులు నమోదు చేస్తున్నాం. కర్మాగారాల్లో పనిచేస్తున్న కార్మికునికి ఆ యజమాని వేతనాలు చెల్లించడానికి నిరాకరించినా, అలస్యం చేసినా, యజమానిపై వేతన చెల్లింపుల చట్టం ప్రకారం కేసు నమోదు చేసి కార్మికునికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటున్నాం. కర్మాగారాల్లో పనిచేసే కార్మికులు, వాహనాలను నడిపే డ్రైవర్‌లు ప్రమాదవశాత్తు మరణించినా, అంగవైకల్యం పొందినా సహాయ కార్మిక కమిషనర్ ముందు కేసు నమోదు చేసి, వారికి తగిన నష్టపరిహారం అందే విధంగా చర్యలు తీసుకుంటాం. కార్మికుల సంక్షేమం పెంపొందించుటకు కావలసిన ఆర్థిక సహాయం అందించుటకు సంక్షేమ నిధిని ప్రభుత్వం ఏర్పాటు చేసింది. దుకాణాల్లో, వ్యాపార సంస్థల్లో, కర్మాగారాల్లో, మోటారు రవాణా సంస్థలలో, సహకార సంఘాల్లో, ధర్మాదాయ శాఖల్లో పని చేయుచున్న వారు కార్మిక సంక్షేమ నిధికి జమచేయు కార్మికులు చట్టపరిధిలోకి వస్తారు. కార్మికుడు తన వాటాగా రూ.2/-, యజమాని కార్మికుని తరపున రూ.5/- నిధికి చెల్లించవలెను. క్యాన్సర్, కిడ్నీ, బ్రెయిన్ ట్యూమర్, గుండెజబ్బు, పక్షవాతం, ఎయిడ్స్, ప్రమాదాల్లో గాయాలకు చికిత్స పొందుతున్న కార్మికులకు లేదా వారి కుటుంబ సభ్యులకు రూ.20 వేల వరకు అర్థిక సహాయం అందించబడును. ప్రమాదంలో మరణం సంభవిస్తే ఈ పథకం కింద రూ.30 వేలు ఆర్థిక సహాయం అందజేయ బడును. కర్మాగారాల్లో ప్రమాదాలు జరిగి అంగవైకల్యం సంభవించిన పక్షంలో రూ.20 వేలు ఆర్థిక సహాయం అందించబడును. ప్రతిభ ఆధారంగా కార్మికుల పిల్లలకు విద్యా ప్రోత్సాహం కింద స్కాలర్‌షిప్పులు అందజేయబడును. పదవ తరగతి, ఐటిఐ, పాలిటెక్నిక్, ఇంజనీరింగ్, మెడిసిన్, లా, బీఎస్సీ (అగ్రికల్చర్, హార్టికల్చర్), బిడిఎస్, డియమ్ఎల్‌టి, యమ్ఎల్‌టి వంటి విద్యనభ్యసిస్తున్న వారికి ఆర్థిక ప్రోత్సాహకం మంజూరు చేయబడును. ఈ పథకంలో లబ్ధిపొందుటకు జనవరి మొదటి వారం నుంచి ఫిబ్రవరి 15లోపు దరఖాస్తు చేసుకోవాలి. వికలాంగులైన విద్యార్థులకు సంవత్సరానికి ప్రత్యేక విద్యా ప్రోత్సాహకం కింద రూ.4 వేలు స్కాలర్‌షిప్ అందజేయబడును. కార్మికుల ఆదాయం పెంచుటకు కుటుంబ సభ్యులకు కుట్టుపని, ఎంబ్రాయిడరి వంటి నైపుణ్య వృత్తుల్లో ఉచిత శిక్షణ ఇవ్వబడును.

లాభాల బాటలో కీరసాగు

● అంతర్జాతీయ స్థాయిలో మార్కెటింగ్
● ఏటేటా పెరుగుతున్న సాగు విస్తీర్ణం

వ్యవసాయం

దోమ: సంప్రదాయంగా వస్తున్న పంటల సాగులో నష్టపోతున్న రైతులు ప్రత్యామ్నాయ పంట సాగుపై మొగ్గు చూపుతున్నారు. పంటల సాగు మార్పుతో రైతులు మంచి లాభాలు గడిస్తున్నారు. ఇక్కడి రైతులు పండిస్తున్న పంటలకు దేశ స్థాయిలోనే కాకుండా ప్రపంచ దేశాల్లో ఎంతో ప్రావీణ్యం సంతరించుకుంది. వికారాబాద్ జిల్లా దోమ మండల పరిధిలోని మల్లేపల్లి, ఐనాపూర్, బట్ల చందారం తదితర గ్రామాల్లో కీర పంట సాగు చేస్తున్నారు. దోమ మండలంలో రైతులు సాగు చేస్తున్న కీర జాతీయ స్థాయిలోనే కాకుండా అంతర్జాతీయ స్థాయిలో సరఫరా అవుతుంది. మనదేశంలో పండించిన కీర రష్యా, ఫ్రెంచ్, జర్మనీ, ఇటలీ, ఫ్రాన్స్, ఇంగ్లాండ్, అమెరికా వంటి దేశాలకు సరఫరా చేస్తున్నారు. ఏడాదిలో ఐదు పంటలు సాగు చేసుకునే వెసులుబాటు కీర పంట సాగుకే సాధ్యమవుతుంది. రైతులు ఇక్కడ పావు, అర ఎకరాల్లో సాగు ప్రారంభించి నేడు 50 ఎకరాల విస్తీర్ణంలో సాగు చేస్తున్నారు. కీరసాగులో మంచి లాభాలు రావడంతో రైతులు ఏటేటా సాగు విస్తీర్ణాన్ని పెంచుకుంటున్నారు. కీర సాగు చేయడానికి ప్రోటోసన్ ఆగో ఎక్స్‌పోట్ అనే కంపెనీవారే విత్తనంతో పాటు పండించిన పంటకు వారే ధర నిర్ణయించి వాటికి రసాయన, క్రిమిసంహారక ఎరువులు కూడా రైతులకు పంపిణీ చేస్తారు. డబ్బును రైతులు కీరలు విక్రయించినప్పుడు అందులో నుంచి తీసుకుంటారు. 30 రోజుల్లోనే ఈ కీరల కాత ప్రారంభమై, తెంపడం పూర్తి అవుతుంది. పంట మొత్తం రెండు నెలల వ్యవధిలోనే పూర్తి అవ్వడం జరుగుతుంది. చిన్న సైజులో ఉన్న కీరలకే ధర అధికంగా నిర్ణయిస్తారు. పెద్ద సైజులో ఉంటే వాటికి ధర తక్కువగా నిర్ణయిస్తారు. రైతులకు విత్తనాలు పంపిణీ చేసినప్పుడే సైజును బట్టి ధరలు ముందుగానే నిర్ణయిస్తారు. 14.5 సైజ్ ఉండే కిలో కీరలకు రూ.30, 17 ఎంఎం సైజ్‌లో ఉండే కీరలకు కిలో రూ.19, 25ఎంఎం సైజ్‌లో ఉండే కీరలకు రూ.11, 33 ఎంఎం సైజ్‌లో ఉండే కీరలకు రూ.4 చొప్పున జల్లీల విధానంతో వీటికి ముందుగానే ధర నిర్ణయిస్తారు. ఒక ఎకరా సాగు చేసుకునే రైతు 65 రోజుల్లో రూ.40-50 వేల వరకు లాభం పొందే అవకాశం ఉంటుంది. నేల పైన కీర సాగు చేయడం కాకుండా పందిళ్ల సాగుతో కీర సాగు చేస్తే ఇంకా ఎక్కువ మొత్తంలో లాభం వచ్చే అవకాశం ఉంటుందని రైతులు అంటున్నారు. తక్కువ నీటితో ఎక్కువ సాగు చేసుకునే వెసులుబాటు ఉంటుంది. రైతులు లాభం పొందవచ్చు. రైతులు సాగు చేసిన కీరలకు గ్రామాల్లోనే కంపెనీ వారు ఏజెన్సీల ద్వారా జల్లీలు పట్టి కీరల సైజులు తీసిన అనంతరం ఇక్కడి నుంచి నగరంలోని కవిడిపల్లి తదితర ప్రాంతాలకు తరలిస్తారు. అక్కడి నుంచి డబ్బాలలో ప్యాకింగ్ చేసి తరలిస్తారు. ఆయా గ్రామాల్లో రైతులు అతి తక్కువ కాలంలోనే ఎక్కువ లాభాలు పొందవచ్చని నాలుగైదు ఏళ్ల నుంచి కీరల సాగు చేసేందుకు ముందుకు వస్తున్నారు. ఈ కీరల సాగుకు పండ్ల తోటలకు, కూరగాయల సాగుకు డ్రిప్ సౌకర్యం ఎలా ఏర్పాటు చేస్తారో అలాగే కీరల సాగులో కూడా డ్రిప్ సౌకర్యం ఏర్పాటు చేసుకుంటారు. రైతులు సాగు చేసిన ఈ పంట విత్తిన దశ నుంచే పంట దిగుబడి రాక సాగు చేసిన రైతు నష్టాలకు గురైతే రైతుల దగ్గర నుంచి ఎలాంటి డబ్బు వసూలు చేయకుండా సాగు విధానాన్ని బట్టి కంపెనీ వారు వారికి నష్టపరిహారం కూడా చెల్లిస్తారు. ఈ కీరలు చల్లదనాన్ని ఇవ్వడంతో వేసవి కాలంలో ఎక్కువ డిమాండ్ ఉంటుంది.



బట్లచందారం తండాలో నేలపై సాగవుతున్న కీర



ట్రేలలో నింపిన కీరలు

పదేళ్ల నుంచి కీర సాగు



దోమ మండలంలో గత పది సంవత్సరాల నుంచి రైతులు కీర సాగు చేస్తున్నారు. రైతులు పండించిన పంటకు మద్దతు ధరలు ప్రకటించకపోయినా కీర సాగు చేసుకునే రైతులకు ముందుగానే ధరలు నిర్ణయిస్తారు. సంవత్సరంలో ఒక రైతు ఐదు పంటలు సాగు చేసుకునే వెసులుబాటు ఏ పంటకు లేదు. 65-70 రోజుల వ్యవధిలోనే పంట పూర్తి అవుతుంది.

-వి.కాశయ్య, ఫీల్డ్ కన్సల్టెంట్, మల్లెపల్లి

మంచి లాభాలు ఉన్నాయి



పది సంవత్సరాల నుంచి కీర పంటను సాగు చేసుకొని బ్రతుకుతున్నాను. మాకు ఉన్న ఒక ఎకరా పొలంలో అర ఎకరా పందిరి ఏర్పాటు చేశాను. ఆ పందిళ్ల సాగులో 8 గుంటల భూమిలో కీర సాగు చేశాను. ఈ 8 గుంటలు సాగు చేసిన కీర పంటతో రూ.20 వేలు లాభం పొందుతున్నాను. భార్యాభర్తలిద్దరం ఆ పంటను ఇతర కూలీలపై ఆధారపడకుండా చేసుకుంటాము.

-వెంకటమ్మ, మల్లేపల్లి

తక్కువ నీటితో కీర సాగు



కొన్ని సంవత్సరాల నుంచి తక్కువ నీటితో కాలువల ద్వారా కీర పంటను సాగు చేస్తున్నాను. అర ఎకరా కీర సాగు చేసుకుంటే రూ.30 వేల రూపాయలు లాభం వచ్చింది. ఆరు సంవత్సరాల నుంచి కీర పంటను సాగు చేసి మంచి లాభాలు పొందుతున్నాను. సంవత్సరంలో నాలుగు సార్లు కీర పంటను సాగు చేస్తున్నాం.

-లక్ష్మన్‌నాయక్, బట్లచందారం తండా

నిత్యపూజలతో అలరారుతున్న బ్రహ్మగిరి క్షేత్రం

ఆధ్యాత్మికం



చేవెళ్ల రూరల్ : రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండల కేంద్రంలోని బ్రహ్మగిరి క్షేత్రంలో నెలకొనిఉన్న శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయంలో సిద్దయ్య, విశ్వకర్మ, గాయత్రీ మాత, గణపతి విగ్రహాలతో పాటు గుడి బయట ఆంజనేయస్వామి, జంట నాగదేవతల విగ్రహాలను నెలకొల్పి భక్తులకు దర్శనం కల్పిస్తున్నారు. ఈ క్షేత్రం భక్తులతో నిత్య పూజలందుకుంటోంది. మహిమాన్వితమైనదిగా భక్తుల నమ్మకం. కాలజ్ఞానం రచించిన శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయాన్ని నెలకొల్పేందుకు విశ్వబ్రాహ్మణులు దాతల సహాయంతో గుడి నిర్మాణం పూర్తి చేశారు. ఈ దేవాలయంలో ప్రతి సోమ, శుక్ర, గురువారాలు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహిస్తారు. దేవాలయ ప్రాంగణంలోఉన్న శ్రీ గాయత్రీ మాతకు ప్రతి గురువారం మహిళలు పెద్దఎత్తున కుంకుమార్చనతో పాటు ప్రత్యేక పూజలు నిర్వహిస్తుంటారు. శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామికి మొక్కితే కోరికలు తీరతాయని భక్తుల నమ్మకం. ఈ దేవాలయానికి చేవెళ్ల ప్రజలతో పాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు, మహిళలు నిత్యం వస్తుంటారు. ఈ క్షేత్రాన్ని దేవాదాయ, ధర్మాదాయ శాఖ ఆధీనంలోకి తీసుకోవాలని దేవాలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు వి. లింగాచారి ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

సీనియారిటీని బట్టి ఉపాధ్యాయులకు

పదోన్నతులు కల్పించాలి

● పీఆర్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి చేవెళ్ల స్వామి

ఉద్యోగపర్వం



చేవెళ్ల రూరల్ : ఏకీకృత సర్వీస్ రూల్స్‌ను రాష్ట్ర ప్రభుత్వం సమర్థవంతంగా నిర్వర్తించాలి. సర్వీస్ రూల్స్‌పై కోర్టు స్టే ఇవ్వడాన్ని ప్రభుత్వ ఉపాధ్యాయులు వ్యతిరేకిస్తున్నారు. సీనియారిటీని బట్టి ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించాలి. అర్హత కలిగిన ఉపాధ్యాయుడికి జూనియర్ కళాశాల లెక్చరర్‌గా పదోన్నతి కల్పించాలి. ప్రతి పాఠశాలకు కంప్యూటర్‌లను ఏర్పాటు చేయడంతో పాటు కంప్యూటర్ బోధకుడిని నియమించాలి. స్థానిక సంస్థల్లో పని చేసే ఉపాధ్యాయ పోస్టులకు లోకల్ క్యాడర్ పోస్టులుగా రాష్ట్రపతి ఉత్తర్వుల ద్వారా ఆర్గనైజేషన్ చేసేందుకు ఎలాంటి న్యాయపరమైన ఇబ్బందులు తలెత్తవు. సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పింఛన్ విధానాన్ని అమలు చేయాలి. రాష్ట్ర ప్రభుత్వం సత్వరమే ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాల్సిన అవసరం ఉంది.

బౌరంపేటలో మృతదేహం లభ్యం

మృతుడు కృష్ణాజిల్లావాసి

దుండిగల్ : బౌరంపేట గ్రామ పరిధిలో ఓ వ్యక్తి మృతదేహం లభ్యమైంది. కృష్ణాజిల్లా నందిగామ ప్రాంతంలోని ముప్పాల గ్రామానికి చెందిన గుంటపల్లి వినోద్(28)కు వివాహం కాలేదు. చిన్నప్పడి నుంచి మేనమామ ఇంటి వద్దే పెరిగాడు. సంవత్సరం క్రితం హైదరాబాద్ వచ్చి జేఎన్‌టీయూ పరిధిలోని విక్రం హాస్టల్‌లో ఉంటున్నాడు. వీఎన్‌ఆర్ మేనేజ్‌మెంట్ కళాశాలలో క్యాంటిన్ సూపర్‌వైజర్‌గా ఏడు నెలల నుంచి పనిచేస్తున్నాడు. ఈనెల 2న రాత్రి 9 గంటల నుంచి అతడు కనిపించకుండా పోయాడు. సోమవారం రాత్రి బౌరంపేట్ గ్రామ ప్రాంతంలోని సింహపురికాలనీ లేఅవుట్‌లోని చెట్లపొదల్లో శవమై కనిపించాడు. స్థానిక ఇందిరమ్మ కాలనీ వాసులు దుర్వాసన రావడంతో దుండిగల్ పోలీసులకు సమాచారం అందజేశారు. సీఐ శంకరయ్య నేతృత్వంలో ఎస్ఐ శ్రీనివాస్ పోలీసులు మృతదేహాన్ని పరిశీలించారు. స్థానికులు బైక్‌ను చూసి అతడు కళాశాల క్యాంటిన్‌లో సూపర్‌వైజర్‌గా పనిచేస్తున్నట్లు పోలీసులకు తెలిపారు. మృతదేహం పూర్తిగా కుళ్లిపోవడంతో అక్కడే గాంధీ ఆసుపత్రి డాక్టర్ లక్ష్మణ్‌రావు సిబ్బందితో వచ్చి పోస్టుమార్టం జరిపారు. మృతుడి సోదరుడు సాయికృష్ణ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

ఎలాంటి గాయాలు లేవు : డాక్టర్

పోస్టుమార్టం నిర్వహించిన డాక్టర్ లక్ష్మణ్‌రావు మృతదేహంపై ఎలాంటి గాయాలు లేవన్నారు. పోస్టుమార్టం నివేదిక వచ్చిన తర్వాత పూర్తి వివరాలు తెలుస్తాయని చెప్పారు.

చివరి సారిగా స్నేహితుడితో మాట్లాడిన మృతుడు..

2వ తేదీన సాయంత్రం చివరిసారిగా స్నేహితుడు నర్సింహతో అప్పుల బాధ ఎక్కువగా ఉందనీ, ఏం చేయాలో తెలియడం లేదనీ, వచ్చే జీతం సరిపోవడం లేదని వినోద్ చెప్పాడు. ఈ విషయాన్ని నర్సింహా పోలీసులకు తెలిపాడు.

భార్యను వేధిస్తున్న వ్యక్తిపై కేసు

ఘట్‌కేసర్ : భార్యను వేధిస్తున్న వ్యక్తిపై పోలీసులు కేసు నమోదు చేశారు. చౌదరిగూడకు చెందిన తుర్క లక్ష్మీ, సిద్దయ్యలకు రెండు సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. కూలీ పని చేసి జీవనం సాగించే సిద్దయ్య మద్యానికి బానిసయ్యాడు. అంతేగాక పనులు చేయకుండా భార్యను హింసించేవాడు. ఈ విషయమై సొంతూరైన ప్రకాశం జిల్లా అద్దంకిలో పలుమార్లు పంచాయతీ పెట్టినా సిద్దయ్య తీరు మారలేదు. దీంతో వేధిస్తున్నాడంటూ మంగళవారం లక్ష్మీ పోలీసులకు ఫిర్యాదు చేసింది. భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ ప్రకాష్ తెలిపారు.

బాలిక అదృశ్యం

కీసర : బాలిక అదృశ్యమైన సంఘటన కీసర పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. దాగిలపురం మమత(17) గత నెల 28వ తేదీన నాగుల చవితి సందర్భంగా పుట్టలో పాలు పోసి వస్తానని వెళ్లి తిరిగి ఇంటికి రాలేదు. దీంతో కుటుంబ సభ్యులు ఆచూకీ కోసం అన్నిచోట్ల వెదికినా ఫలితం లేకపోయింది. దీంతో మంగళవారం మమత కుటుంబ సభ్యులు స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ సురేందర్‌గౌడ్ తెలిపారు.



మమత(ఫైల్‌ఫొటో)

‘వీఎన్‌ఆర్ విజ్ఞానజ్యోతి’కి గ్లోబల్ ఎడ్యుకేషన్ అవార్డు



ఢిల్లీలో అశోక్‌చౌహాన్ నుంచి అవార్డును అందుకుంటున్న బీఎన్‌రావు

నిజాంపేట్ : ప్రగతినగర్ సమీపంలోని వీఎన్‌ఆర్ విజ్ఞాన జ్యోతి ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ పాటిస్తున్న విట్ అండ్ విల్ బోధన పద్ధతికిగాను గ్లోబల్ ఎడ్యుకేషన్ సమ్మిట్‌లో పురస్కారానికి ఎంపికైంది.

ఢిల్లీలో జరిగిన రెండో ప్రపంచ విద్యా శిఖరాగ్ర సమావేశంలో పురస్కారాన్ని విజ్ఞానజ్యోతి కళాశాల అధ్యక్షుడు డా. బీఎన్‌రావు అఖిల భారత పంచాయత్ వర్కింగ్ ప్రెసిడెంట్ డా. అశోక్‌చౌహాన్ చేతుల మీదుగా అందుకున్నారు. అవార్డు రావడానికి ముఖ్యంగా అధ్యాపకులు అలోచింపజేసే బోధనే కారణమన్నారు. శిఖరాగ్ర సమావేశంలో అవార్డు అందుకోవడం గర్వంగా ఉందన్నారు.

నిర్దేశించిన లక్ష్యాలను అధిగమించాలి

నాటిన ప్రతి మొక్కను సంరక్షించాలి
మిషన్ భగీరథతో ఇంటింటికి నీరందించాలి
వీడియో కాన్ఫరెన్స్‌లో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎస్పీసింగ్

కీసర రూరల్ : హరితహారంలో జిల్లాకు నిర్దేశించిన లక్ష్యాలను అధిగమించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎస్పీసింగ్ జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. మంగళవారం సచివాలయం నుంచి హరితహారం, గ్రామాలలో తాగునీటి సరఫరా, మిషన్ భగీరథపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హరితహారంలో భాగంగా జిల్లాలోని జాతీయ రహదారులు, ఆర్ అండ్ బీ రహదారులకు ఇరువైపులా, మెగాసైట్‌లలో మొక్కలు నాటేలా చర్యలు తీసుకోవాలన్నారు. మొక్కల సంరక్షణకు బ్రిగేడ్‌లను ఏర్పాటు చేయాలని సూచించారు. నాటిన ప్రతి మొక్కను జియోట్యాగింగ్ చేయాలని చెప్పారు. జిల్లాలోని ప్రతి గ్రామానికి తాగునీటి సరఫరా, రోడ్డు సౌకర్యం కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మిషన్ భగీరథ పనులను వేగవంతం చేసి ఇంటింటికి మంచి నీరు అందించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మూడు నెలల్లో ఇంటింటికి వెళ్లి భూరికార్డుల వివరాలను నమోదు చేయాలని చెప్పారు. ప్రభుత్వం దసరా కానుకగా మహిళలకు అందజేయనున్న బతుకమ్మ చీరలను భద్రపరిచేందుకు అన్ని సౌకర్యాలున్న గోదాములను గుర్తించాలని సూచించారు. కలెక్టర్ ఎం.వి.రెడ్డి మాట్లాడుతూ జిల్లాకు నిర్దేశించిన హరితహారం లక్ష్యాలను అధిగమించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లాలోని 65 చెరువుల గట్లపై ఈత మొక్కలను, స్టైలో గడ్డి విత్తనాలను వేయడం జరిగిందని తెలిపారు. నాటిన మొక్కలను సంరక్షించేందుకు జిల్లాలో 17 వేల హరితసేనలను నియమించడం జరిగిందని వెల్లడించారు. శామీర్‌పేట మండలం అలియాబాద్ గ్రామం నుంచి లక్ష్మాపూర్ గ్రామం వరకు రోడ్డుకు ఇరువైపులా 18 కిలోమీటర్ల మేర మొక్కలు నాటి ట్రీగార్డులను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. నాటిన మొక్కల సంరక్షణకు స్థానికులనే కాపలాగా నియమించామని వివరించారు. రైతుల సర్వే యుద్ధప్రాతిపదికన చేపట్టాలని ముఖ్యమంత్రి ఆదేశించారని తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్‌లో డీఎఫ్‌వో కృష్ణ, డీఆర్‌డీవో కౌటిల్య, ఆర్‌డీవో హనుమంత్ రెడ్డి, డీపీవో సురేష్ మోహన్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

‘రాజీవ్ స్వగృహ’ ధరలపై అసంతృప్తి!

తగ్గిస్తేనే కొనుగోలు చేస్తామంటున్న ఉద్యోగులు
ధరలు తగ్గించేది లేదంటున్న సర్కార్
సీఎం నిర్ణయం కోసం ఎదురు చూపు

హైదరాబాద్, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి): రాజీవ్ స్వగృహ ఇళ్ల విషయంలో ప్రభుత్వం నిర్ణయించిన ధరలపై ఉద్యోగులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ధరలను మరింత తగ్గిస్తే కొనుగోలు చేస్తామని ఇప్పటికే కొందరు ఉద్యోగులు ప్రకటించారు. రాజీవ్ స్వగృహ ఇళ్ల ధరలను తగ్గించాలని టీఎన్జీవో సంఘం నాయకులు సైతం హౌసింగ్ శాఖ అధికారులకు ఇప్పటికే వినతి పత్రాన్ని ఇచ్చారు. అయితే, స్వగృహ ఇళ్లు నిర్మించిన బండ్లగూడలో మొదటి దశలో 2245, పోచారంలో 1474 ఫ్లాట్లను అమ్మాలని సర్కార్ నిర్ణయించింది. బండ్లగూడలోని ఫ్లాట్లలో నిర్మాణం పూర్తైనవాటికి చదరపుటడుగుకు రూ. 1,900 చొప్పున, పూర్తిగా నిర్మాణం కాని ఫ్లాట్లను రూ. 1,700 చొప్పున, పోచారంలోని ఫ్లాట్లను చదరపుటడుగుకు రూ. 1,700, అసంపూర్తిగా నిర్మాణంలో ఉన్న ఫ్లాట్లకు రూ. 1,500 చొప్పున విక్రయించాలని నిర్ణయించింది. కాగా ఈ రెండు ప్రాజెక్టుల్లోనూ గృహ నిర్మాణం జరిగి పదేళ్లు కావస్తున్న నేపథ్యంలో ప్రభుత్వం నిర్ణయించిన ధరలు తమకు భారమేనని ఉద్యోగులు అంటున్నారు. పోచారం అయితే నగరానికి చాలా దూరంలో ఉందనీ, అక్కడి నుంచి తాము పనిచేసే కార్యాలయాలకు చేరడానికి చాలా సమయం పడుతుందని అంటున్నారు. ప్రభుత్వం నిర్ణయించిన ధరలు అధికంగా ఉన్నాయని, వాటిని తగ్గించాలని ఉద్యోగులు కోరుతున్నారు. మరోవైపు.. ధరల విషయంలో వెనక్కితగ్గేది లేదని రాజీవ్ స్వగృహ కార్పొరేషన్ అధికారులు చెబుతున్నారు.

ఈ నెలాఖరులో ఆన్‌లైన్ ద్వారా బుకింగ్ ప్రారంభిస్తున్నామని పేర్కొంటున్నారు. అయితే.. ధరల విషయంలో తుది నిర్ణయం సీఎం కేసీఆర్‌దేనని అధికారులు చెబుతుండగా.. దాని కోసం ఉద్యోగులు ఎదురుచూస్తున్నారు.

శామీర్‌పేట సీఐ బదిలీ

శామీర్‌పేట : శామీర్‌పేట పోలీస్ ఇన్‌స్పెక్టర్(సీఐ)గా పనిచేస్తున్న సత్తయ్యగౌడ్ బదిలీ అయ్యారు. ఈ మేరకు మంగళవారం సైబారాబాద్ పోలీస్ కమిషనర్ సందీప్ శాండిల్యా ఉత్తర్వులను జారీ చేశారు. శామీర్‌పేట కొత్త ఇన్‌స్పెక్టర్‌గా శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లో పనిచేస్తున్న భాస్కర్‌రెడ్డిని సీపీ బదిలీ చేశారు. బదిలీ అయిన శామీర్‌పేట ఇన్‌స్పెక్టర్ సత్తయ్యను సైబారాబాద్ పోలీస్ కమిషనర్ ఆఫీస్‌కు అటాచ్ చేసినట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

వేళలు పాటించని అధికారులు

ఇబ్బందుల్లో ప్రజలు.. పట్టించుకోని ఉన్నతాధికారులు

కుత్బుల్లాపూర్ : అధికారులు, సిబ్బంది నిర్లక్ష్యంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఏ అధికారి ఎప్పుడు వస్తారో ఎప్పుడు వెళతారో తెలియక ప్రజలు అయోమయానికి గురవుతున్నారు. ప్రతిరోజు ఉదయం 10 గంటలలోపు కార్యాలయంలో ఉండాల్సిన అధికారులు, సిబ్బంది 11 గంటలు దాటినా సీట్లలో కనిపించడంలేదు. ఉన్నతాధికారుల నిర్లక్ష్యాన్ని ఆసరాగా చేసుకుంటున్న సిబ్బంది కూడా తమ బాస్‌ల దారిలోనే నడుస్తున్నారు. మంగళవారం ‘ఆంధ్రజ్యోతి’ సర్కిల్ కార్యాలయానికి వెళ్లిన సమయంలో కొందరు అధికారులు, సిబ్బంది తప్పా ఎక్కువ శాతం కార్యాలయానికి వచ్చి మొహం చూపెట్టిన దాఖలాలు కనిపించలేదు. ప్రధానంగా ఇంజనీరింగ్, టౌన్‌ప్లానింగ్, రెవెన్యూ, శానిటేషన్, యూసీడీ సిబ్బంది అధికారులు పూర్తిగా నిర్లక్ష్యం గా ఉంటున్నారనీ, విధులకు హాజరు కాకుండా ఫీల్డ్‌వర్క్ పేరు తో సొంత పనులపై తిరుగుతున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. కుత్బుల్లాపూర్ ఉప కమిషనర్ సుధాంష్ ఈనెల 11వ తేదీ వరకు ఢిల్లీలో జరిగే ఓ వర్క్‌షాపుకు వెళ్లారు. ఆయన కార్యాలయానికి రాకపోవడంతో అధికారులు, సిబ్బంది నామ మాత్రంగా హాజరయ్యారు. గాజులరామారం ఉప కమిషనర్ విజయ్‌కుమార్ పది గంటలలోపు కార్యాలయానికి వచ్చినా సిబ్బంది హాజరు కాకపోవడం విశేషం. అధికారులు, సిబ్బంది పనితీరుతో వివిధ పనులపై వస్తున్న ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇదే పరిస్థితి కొనసాగితే ప్రజలకు కష్టాలు తప్పవు. ఉన్నతాధికారులు ఇప్పటికైనా అధికారులు, సిబ్బందిని సకాలంలో విధులకు హాజరయ్యేలా చూస్తారా లేదా అనేది ప్రశ్నార్థకం.



పింఛన్ విభాగంలో అధికారులు లేక ఖాళీగా ఉన్న కుర్చీలు



టౌన్ ప్లానింగ్ విభాగంలో ఖాళీగా ఉన్న కుర్చీ

చికిత్స పొందుతూ మహిళ మృతి

శామీర్‌పేట : రోడ్డు ప్రమాదంలో గాయపడిన ఓ మహిళ చికిత్స పొందుతూ మంగళవారం ఉదయం మృతి చెందింది. పోలీసుల కథనం ప్రకారం... శామీర్‌పేట మండలం అలియాబాద్ గ్రామానికి చెందిన భూపతి లక్ష్మీనారయణ(49), భూపతి అనిత(46)లు భార్యభర్తలు. కొన్నాళ్లుగా ఘన్‌పూర్ మెడిసిటీ ఆస్పత్రిలో భార్య అనిత హౌస్‌కీపర్‌గా, భర్త లక్ష్మీనారాయణ సెక్యూరిటీగార్డుగా పనిచేస్తున్నారు. కాగా జూలై 29న వీరు విధుల నిమిత్తం బైక్‌పై అలియాబాద్ నుంచి మెడిసిటీకి వెళుతున్నారు. ఉదయం 7.30 గంటలకు మార్గమధ్యలో హైదరాబాద్ నుంచి కరీంనగర్‌కు వెళుతున్న ఆర్టీసి బస్సు ప్రమాదవశాత్తు వీరి బైక్‌ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో భార్యభర్తలు అనిత, లక్ష్మీనారాయణలకు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే వీరిని చికిత్స నిమిత్తం నగరంలోని కాచిగూడలో గల ఎస్‌వీఎస్ ప్రైవేట్ ఆస్పత్రికి తరలింఆచారు. అక్కడ చికిత్స పొందుతూ అనిత మంగళవారం ఉదయం మృతి చెందింది. కాగా భర్త లక్షీనారాయణ ఇంకా ఆస్పత్రిలోనే చికిత్స పొందుతున్నాడు. శామీర్‌పేట ఎస్ఐ నవీన్‌రెడ్డి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

రామకృష్ణాపురం రైతు బజార్‌లో కూరగాయల ధరలు

నేరేడ్‌మెట్: టమాట-43, వంకాయ-25, బెండకాయ-33, పచ్చిమిర్చి-43, కాకరకాయ- 28, బీరకాయ-23, క్యాబేజి-11, బీన్స్-43, క్యారెట్-48, కాలిఫ్లవర్-23, దొండకాయ-23, చిక్కుడు-53, గోకరకాయ-33, బీట్‌రూట్-23, కాప్సికం-38, ఆలుగడ్డ-13, కీరా-15, దోసకాయ-19, సొరకాయ-15, పొట్లకాయ-18, కందగడ్డ-23 ఉల్లిపొరక-9, ఉల్లిగడ్డలు13, అరటి-9, చామగడ్డ-26, ముల్లంగి-9.



మార్కెట్‌యార్డు నిర్మాణానికి మోక్షమెప్పుడో?

- ప్రతిపాదనలకే పరిమితమైన మచ్చబొల్లారం మార్కెట్ యార్డు
- పట్టించుకోని అధికారులు



మచ్చబొల్లారం మార్కెట్ యార్డు

అల్వాల్: నేతల మాటలు నీటి మూటలు అన్నానుడి అక్షరాలా నిజం అవుతుంది. అల్వాల్ సర్కిల్‌లోని మచ్చబొల్లారం మార్కెట్ యార్డు పరిస్థితి. 1997లో ఈ మార్కెట్ యార్డు నిర్మాణానికి అప్పటి ప్రభుత్వం హామీనిచ్చింది. దీనికి సంబంధిత అధికారులు ప్రతిపాదనలు రూపొందించారు. కాని వాటిని ఇప్పటి వరకు అమలు చేయలేదు. మార్కెట్ నిర్మాణం జరుగుతుందని ఆశించినా ప్రజలు, కూరగాయల వ్యాపారులు ఆశలు ఆడియాసలుగానే మిగిలాయి. ప్రజాప్రతినిధుల నిర్లక్ష్యం, అధికార యంత్రాంగం పట్టింపు లేని ధోరణి వెరసి అల్వాల్ సర్కిల్ పరిధిలోని మచ్చబొల్లారం, మార్కెట్ యార్డు నిర్మాణానికి గ్రహణం పట్టింది. దేవుడు వరమిచ్చినా పూజారి కనికరించడు అన్న చందంగా ఈ మార్కెట్ యార్డు పరిస్థితి తయారైంది. దీనికి నిధులు మంజూరైనప్పటికీ నిర్మాణ పనులు మాత్రం కేవలం ప్రతిపాదనలకే పరిమితమయ్యాయి. అల్వాల్‌లో రైతు బజారు ఏర్పాటు కాక ముందు మచ్చబొల్లారం మార్కెట్ యార్డు ఇక్కడ ప్రధాన వ్యాపార కేంద్రంగా ఉండేది. అనంతరం అల్వాల్‌లో రైతు బజారు ఏర్పాటైనప్పటికీ ఇక్కడ కూరగాయలు విక్రయాలతో పాటు నిత్యావసర వస్తువులకు సైతం ఈ మార్కెట్ ప్రధాన కేంద్రంగా ఉంది. మచ్చబొల్లారం మార్కెట్‌లో వసతులు కల్పించలేదు. సమస్యలు సైతం అధికంగా ఉన్నాయి. దీంతో వ్యాపారులతో పాటు వినియోగదారులు సైతం నిత్యం పలు రకాల ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గ్రామ పంచాయితీ హయాంలో కల్పించిన వసతులతోనే నేటికి ఈ మార్కెట్ కొనసాగుతోంది. అనంతరం అల్వాల్ మున్సిపాలిటీ ఏర్పడిన తర్వాత ఈ మార్కెట్ యార్డు మున్సిపాలిటీ పరిధిలోకి వచ్చింది. ఈ మార్కెట్‌ను అభివృద్ధి పరుస్తామని ప్రజాప్రతినిధులు, అధికారులు హామీల వర్షం కురిపించారు. కాని ఆచరణలో మాత్రం పూర్తిగా విఫలమయ్యారు. కేవలం మరుగుదొడ్ల నిర్మాణం తప్పితే పెద్దగా అభివృద్ధి జరగలేదు. ప్రధానంగా కూరగాయల వ్యాపారులు నేలపైనే క్రమ విక్రయాలు కొనసాగిస్తున్నారు. తగిన స్థలం ఉన్నప్పటికీ ప్రస్తుతం ఈ మార్కెట్ ఇరుకుగా ఉంది. మార్కెట్‌లోని పరిసరాలు అపరిశుభ్ర వాతావరణానికి నెలవుగా మారాయి. ఫలితంగా దుకాణదారులతో పాటు వినియోగదారులు తీవ్ర ఇబ్బందులను గురవుతున్నారు. వీటన్నింటినీ దృష్టిలో పెట్టుకుని ఇక్కడ మార్కెట్ యార్డు నిర్మించేందుకు మొదట్లో మున్సిపల్ అధికారులు ప్రతిపాదనలు రూపొందించారు. వీటిని ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లినా అప్పట్లో పెద్దగా స్పందన కనిపించలేదు. 1997ఓ మున్సిపాలిటీ ఆకస్మికంగా పర్యటించిన మున్సిపల్ మంత్రి బండారు సత్యనారాయణ దృష్టికి ప్రస్తుత కంటోన్మెంట్ ఎమ్మెల్యే సాయన్న తీసుకువెళ్లగా ఆయన స్పందించి నిధుల మంజూరుకు హామీనివ్వడంతో పాటు సంబంధిత శాఖ నుంచి తగిన వాటా నిధులు ఇస్తామని, దీనికి మున్సిపల్ నిధులు కలిపి మార్కెట్ యార్డు నిర్మాణాన్ని చేపట్టాల్సిందిగా మున్సిపల్ అధికారులను ఆయన ఆదేశించారు. ఈ దశలో మున్సిపల్ అధికార యంత్రాంగం దాదాపు రూ.40 లక్షల వ్యయంతో మార్కెట్ యార్డు నిర్మాణ పనులను ప్రతిపాదించారు. అయితే ఏమైందో గాని అప్పటి నుండి పనులు జరగలేదు. అనంతరం 2014-15లో స్థానిక కార్పొరేటర్ రాజ్ జితేంద్రనాథ్ చొరవ తీసుకుని మార్కెట్ యార్డు నిర్మించాలని కౌన్సిల్‌లో పట్టుబట్టగా జీహెచ్‌ఎంసీ రూ.4.5 కోట్లతో ఈ మార్కెట్ యార్డును అత్యాధునికంగా నిర్మించాలని తీర్మానించారు. మార్కెట్‌ను నిర్మిద్దాం అనుకునే సమయంలోనే మార్కెట్ యార్డు స్థలం తమదని స్థానికులు కోర్టును ఆశ్రయించారు. దీంతో మచ్చబొల్లారం మార్కెట్ యార్డు నిర్మాణం కలగానే మారింది.

ప్రతిపాదనలకే పరిమితం

మార్కెట్ యార్డుకు సంబంధించినటువంటి స్థలం విషయంలో అల్వాల్ జీహెచ్‌ఎంసీ అధికారులు సైతం పూర్తిగా విఫలమయ్యారు. జీహెచ్‌ఎంసీకి సంబంధించిన స్థలమని రుజువు చేయడంలో నిర్లక్ష్యం వహిస్తున్న కారణంగానే పనులు ఓ కొలిక్కి రావడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు చొరవ తీసుకుని కృషి చేస్తే మంచి మార్కెట్ యార్డు నిర్మాణం జరుగుతుంది. అప్పుడు కూరగాయాల వ్యాపారులతో పాటు వినియోగదారుల సమస్యలను పూర్తిగా పరిష్కారమయ్యే అవకాశముంది.

ప్రారంభమైన రాఘవేంద్ర స్వామి ఆరాధన



ప్రత్యేక అలంకరణలో స్వామివారి బృందావనం

మల్కాజిగిరి: మంత్రాలయ రాఘవేంద్ర స్వామివారి ఆరాధనోత్సవాలు మల్కాజిగిరి వెంకటేశ్వర నగర్‌లోని రాఘవేంద్ర స్వామివారి మఠంలో మంగళవారం ప్రారంభమయ్యాయి. ఈ ఆరాధానోత్సవాలు మూడు రోజుల పాటు నిర్వహించను న్నారు. శ్రావణ మాసం కృష్ణ ప్రతిప దలో పూర్వారాధన ప్రకారం మంగ ళవారం నిర్మాల్యం, అష్టోత్తర పారా యణం, విశేష ఫలపంచామృతాభిషే కం, కనక మహాపూజ, పండి తులచే స్వామివారి ప్రవచనాలు, 12 గంటల కు అలంకార, బ్రాహ్మణ సేవ, హస్తో దక, మహామంగళ హారతి, తీర్థ ప్రసాద వితరణ నిర్వహిం చారు. రాత్రి స్వామివారి రథోత్సవం, నిర్వహించనున్నట్టు ఆలయ మేనేజర్ మహేష్ బాబు తెలిపారు. పలువురు భక్తులు హాజరై స్వామి వారి సేవలో తరిం చారు. బుధవారం మద్యారాధన కార్యక్రమాలు నిర్వహిస్తారు.

రూ. 12లక్షలతో భూగర్భ డ్రైనేజీ పనులు



డ్రైనేజీ పనులకు ప్రారంభిస్తున్న కార్పొరేటర్ పుష్పలతారెడ్డి

నేరేడ్‌మెట్: వినాయక్ నగర్ డివిజన్ చంద్రగిరి కాలనీలో రూ. 12 లక్షల వ్యయంతో చేపట్టనున్న భూగర్భ డ్రైనేజీ పనులకు కార్పొరేటర్ బద్దం పుష్పలతారెడ్డి మంగళవారం ప్రారంభించారు. కాకతీయ నగర్‌లో కూడా భూగర్భ డ్రైనేజీ పనులకు ప్రారంభించారు. ప్రజలకు మౌలిక సదుపాయాల కల్పనలో రాజీలేకుండా పనిచేస్తానని అన్నారు. కార్యక్ర మంలో నాయకులు బద్దం పరుశరాంరెడ్డి, ఏఈ స్వరూప, వర్క్ ఇన్‌స్పెక్ట ర్ నరేందర్, వార్డు సభ్యులు నగేష్, పరీద్, లతా, శ్రీదేవి, చంద్రకాంత్, సత్యనారాయణ, ప్రభాకర్‌రెడ్డి, గోపాల్, బాలకృష్ణ, సూరి, ఎం. జగదీష్ గౌడ్‌తో పాటు కాలనీ వాసులు సత్తయ్య, భాస్కర్‌రావు, స్వామి, రామా రావు, జయప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

● రామకృష్ణ స్కూల్‌లో ‘హరితహారం’



ప్రకృతి పరిరక్షణపైనే మానవాళి మనుగడ ఆధారపడి ఉందని, ప్రతి ఒక్కరూ మొక్కలను నాటి వాటిని సంరక్షించాలని శ్రీరామకృష్ణ స్కూలు ప్రిన్సిపల్ ప్రదీప్ విద్యార్థులకు సూచించారు. మంగళవారం మౌలాలి డివిజన్ లక్ష్మీనగర్ కాలనీలోని శ్రీరామకృష్ణ స్కూలులో లయన్స్ క్లబ్ శాంతినిలయం ఆధ్వర్యంలో చేపట్టిన హరితహారంలో విద్యార్థులతో కలసి క్లబ్ ప్రతినిధులు మొక్కలు నాటారు. అనంతరం వారు మాట్లాడుతూ చెట్లను పెంచుదాం - పచ్చదనాన్ని పెంచుదాంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో క్లబ్ జోన్ ఛైర్‌పర్సన్ జి. రవిందర్‌రెడ్డి పాల్గొన్నారు. **- మౌలాలి**

మొక్కల సంరక్షణ మరిచారు..



ఈస్ట్ ఆనం ద్‌బాగ్ డివిజన్‌లోని ఏపీఐ ఐసీ కాలనీలోని వెల్ఫేర్ అసోసియోషన్ కార్యాలయ ఆవరణలో డంప్‌చేసి న మొక్కలు ఎండిపోయా యి. హరితహారంలో భాగం గా 200పైగా మొక్కలను తీసుకొచ్చి డంపింగ్ చేసి ఎలాంటి రక్షణ చర్యలు తీసు కోకపోవడంతో మొక్కలు ఎండి పోయాయి. అధికారుల తీరు చూస్తుంటే మొక్కల పంపిణీ నమోదు చేసుకుంటూ చేతుల దులుపుకుంటున్నారే తప్ప వాటి రక్షణ, నాటడంపై శ్రద్ధ చూపడం లేదని కాలనీవాసులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైన అధికారులు మొక్కల సంరక్షణకు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. **- మౌలాలి**

అల్వాల్ సీఐ ఆనంద్‌రెడ్డి బదిలీ



అల్వాల్: అల్వాల్ స్టేషన్ హౌజ్ ఆఫీసర్ ఆనంద్‌రెడ్డి సైబరాబాద్ కమిషనరేట్‌కు బదిలీ అయ్యారు. ఆయనస్థానంలో కమిషనరేట్ పరిధి లో ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్‌గా పని చేస్తున్న శ్రీకాంత్‌గౌడ్ అల్వాల్ ఎస్‌హెచ్‌వోగా రానున్నారు. ఆనంద్‌రెడ్డి సుమారుగా 2 సంవత్సరాలుగా అల్వాల్ ఇన్‌స్పెక్టర్‌గా బాధ్యతలుచేపట్టి శాంతి భద్రతల పరిరిక్షణలో కీలక భూమిక పోషించారు. కాలనీ సంక్షేమ సంఘాలతో తరుచూ సమావేశాలు నిర్వహించి కాలనీలలో ముఖ్య కూడలి వద్ద సీసీ కెమెరాల ఏర్పాటు చేసేలా కృషి చేశారు. దీంతో పాటు కుటుంబాల తగదాలను పరిష్కరించడానికి ప్రత్యేక కౌన్సెల్ ఏర్పాటు చేసి ఎంతో మంది దంపతులను విడిపోకుండా చర్యలు తీసుకున్నారు. దొంగతనాల నివారణతో పాటు శాంతి బద్రతల పరిరక్షణకు ఆయన ప్రత్యేక చొరవ చూపారు. రానున్న సీఐ శాంతి బద్రతల పరిరక్షణ కోసం కృషి చేయాలని ప్రజలు కోరుతున్నారు.

సెంటర్ ఫర్ దళిత స్టడీస్‌పై అవగాహన

మల్కాజిగిరి: సెంటర్ ఫర్ దళిత స్టడీస్ ఆధ్వ ర్యంలో నేరేడ్‌మెట్‌లోని డా. బీఆర్ అంబేద్కర్ భవన్ లో మంగళవారం అవగాహన సదస్సును నిర్వహిం చారు. ముఖ్య అతిథిగా సెంటర్ పర్ దళిత స్టడీస్ డైరెక్టర్ ప్రొఫెసర్ సత్యనారాయణ హాజరయ్యారు. నిరుద్యోగ యువతీ యువకులకు వృత్తి నైపుణ్యాత వల్ల కలిగే ప్రయోజనాలు వివరించారు. కార్యక్రమంలో రీసెర్చ్ ఆపీసర్ డాక్టర్ రవి, టీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు రావుల అంజయ్య, ఎస్‌సీఆర్‌పీ సొసైటీ అధ్యక్షుడు పీఎస్. శ్రీనివాస్, గంగాధరి కృష్ణ, జ్ఞానేశ్వర్, శంకర్, రాజు, ప్రశాంత్ పాల్గొన్నారు.

‘దశలవారీగా సమస్యల పరిష్కారం’



కృష్ణనగర్ కాలనీలో పర్యటిస్తున్న కార్పొరేటర్

మౌలాలి: మౌలాలి డివిజన్‌లోని డాక్టర్ కృష్ణానగర్ కాలనీలో కార్పొరేటర్ ముంతాజ్‌పాతీమా పర్యటించి కాలనీవాసులను సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మంచినీరు, డ్రైనేజీ, రోడ్లు తదితర సమస్యలు ఉన్నాయని కాలనీవాసులు తెలిపారు. వాటిలో ప్రధాన సమస్య మంచినీటి సమస్యపై జలమండలి అధికారులతో మాట్లాడి వేంటనే తగిన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. రోడ్లు, డ్రైనేజీ పనులను దశలవారిగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈమె వెంట జలమండలి డీజీఎం జాన్ షరీఫ్, జలమండలి సహాయాధికారి మనోహర్, ఏఈ సృజన, వార్డు సభ్యులు, కాలనీవాసులు తదితరులు ఉన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ దివ్య

అంగన్‌వాడి, ఏఎన్ఎంలు కలిసి పనిచేయాలి

అనంతగిరి : అంగన్‌వాడీలు, ఏఎన్ఎంలు కలిసి పనిచేయాలని కలెక్టర్ దివ్య అన్నారు. మంగళవారం అనంతగిరిలో జిల్లా వైద్యాధికారి కార్యాలయంలో నిర్వహించిన సమావేశానికి ఆమె అతిథిగా హాజరై మాట్లాడారు. గర్భిణులు, మాతా శిశువుల సంక్షేమంతోనే ఆరోగ్య వంతమైన సమాజం ఉంటుందన్నారు. గర్భిణి సమయం నుంచే అంగన్‌వాడీలు, ఏఎన్ఎంలు వారికి అందాల్సిన వైద్య, పౌష్టికాహారాన్ని అందించాలన్నారు. శిశువులకు సమయానికి టీకాలు అందించడం ఆరోగ్య శాఖ బాధ్యత అయితే వారికి పౌష్టికాహారాన్ని అందజేయాల్సిన బాధ్యత అంగన్‌వాడీలదన్నారు. వారికి పౌష్టికాహారం, సరైన సమయంలో టీకాలు వేయించడంలో అలసత్వం వహించకూడదన్నారు. రెండు శాఖలు సమష్టిగా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమాధికారి జోత్స్న, జిల్లా వైద్యాధికారి దశరథ్, సీడీపీఓలు, వైద్యశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

ఆసుపత్రికి రోగుల తాకిడి

గ్రామాల్లో పారిశుధ్యం లోపం..

వాంతులు, విరేచనాలు, చలి జ్వరాలతో ఆసుపత్రికి..

రోజు రోజుకు పెరుగుతున్న రోగుల సంఖ్య..



రోడ్డుపై ప్రవహిస్తున్న మురుగు నీరు

మర్పల్లి : మర్పల్లి మండలంలో పారిశుధ్య లోపం, అపరిశుభ్రత కారణంగా వాంతులు, విరేచనాలతో బాధపడుతున్న రోగుల సంఖ్య రోజు రోజుకు పెరుగుతోంది. గత మూడు వారాల్లో ఈ లక్షణాలతో మర్పల్లి సామాజిక ఆరోగ్య కేంద్రానికి 365 మంది వరకు బాధితులు చికిత్స వచ్చారంటే పరిస్థితి గ్రామాల్లో ఏ విధంగా ఉందనేది స్పష్టమవుతోంది. మండల పరిధిలో 19 గ్రామ పంచాయతీల్లో పారిశుధ్యం లోపించింది. సరైన నిధులు లేక గ్రామ సర్పంచులు, పారిశుధ్య పనులు చేపట్టకపోవడంతో ఏ గ్రామంలో చూసినా మురికి కాలువలు నిండి మురుగు రోడ్లపై ప్రవహిస్తోంది. అడపాదడపా కురుస్తున్న వర్షాలతో గ్రామాల్లో నెలకొన్న పారిశుధ్యం లోపం కారణంగా ప్రజలు వాంతులు, విరేచనాలతో బాధపడుతున్నారు. ఇదిలా ఉంటే, 200 మందికి పైగా మలేరియాతో బాధపడుతున్న రోగులు ఈ ఆసుపత్రికి వచ్చారు. కలుషితమైన నీరు, పారిశుధ్య లోపంతోనే రోగుల సంఖ్య పెరిగి పోతుందని వైద్య సిబ్బంది పేర్కొంటున్నారు. ఇదిలా ఉంటే, ప్రైవేట్, ఇతర పట్టణాలకు వెళ్లిన రోగుల సంఖ్య ఇంకా అధనంగా ఉంది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి గ్రామాలలో పారిశుధ్య పనులు మెరుగయ్యేలా చర్యలు తీసుకోవాలని, రోగులకు సరైన వైద్య సేవలు చొరవ తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

కలుషిత నీరు తాగడం వల్లే...

- డాక్టర్ రాజు, సీఏఎస్, సీహెచ్‌సీ, మర్పల్లి



వాంతులు, విరేచనాలు, చలిజ్వరంతో నిత్యం మర్పల్లి సీహెచ్‌సీకి 10 నుంచి 15మందికి పైగా వస్తున్నారు. ముఖ్యంగా కలుషిత నీరు తాగడం, గ్రామాల్లో మురుగు నీరు అధికంగా ఉండడం వల్ల దోమలు అధికమై దోమలు కుట్టడంతో ఇలాంటి విష జ్వరాలు వ్యాపిస్తున్నాయి. వర్షాకాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల పట్ల అవగాహన కల్పిస్తున్నా ఆసుపత్రికి వచ్చే రోగుల సంఖ్య రోజు రోజుకు పెరుగుతోంది.

యథేచ్ఛగా నరికివేత

- ఒకవైపు నాటుడు... మరోవైపు నరుకుడు
- చోరీ అవుతున్న కలప.. చోద్యం చూస్తున్న అధికారులు..
- ఒక వైపు హరితహారం... మరోవైపు కలప తరలింపు
- మామూముళ్లమత్తులో అధికారులు.. వ్యాపారుల జోరు..
- నిత్యం యథేచ్ఛగా తరలిపోతున్న కలప

పరిగి: ఒకవైపు హరితహారం పేరిట ప్రభుత్వం కోట్లాది రూపాయాలు వెచ్చిస్తుండగా, మరోవైపు కలప అక్రమంగా యథేచ్ఛగా తరలిస్తున్నారు. చెట్లను సంరక్షించాల్సిన అధికారులే చూసిచూడనట్లుగా వ్యవహరిస్తుండడంతో కలపవ్యాపారుల దందా జోరుగా సాగుతోంది. పొలాల్లోని కలప అనుమతి లేకుండా తరలిపోతుండగా, అడవుల్లో అయితే దొంగచాటుగా చెట్లను కూకటివేళ్లతో మాయం చేస్తున్నారు. అయితే వారు మొక్కలు నాటింది కాదు. నీరు పోసి పెంచినవారు కాదు. చమటోడ్చి వాటికి కంచెవేసి కాపాడిన వారు అంతకంటే కాదు. కానీ నేడు కొందరు అక్రమార్కులు వారి సొంత ఆస్తిల్లా భావించి, ఆయా ప్రాంతాల్లో ఏపుగా పెరిగిన విలువైన చెట్లను యథేచ్ఛగా నరికితరలిస్తున్నారు. కంటికి రెప్పలా అడవిని కాపాడాల్సిన అటవీశాఖ అధికారులు మాముళ్ల మత్తులో మునిగిపోవడంతో నిత్యం అక్రమంగా కలప తరలిపోతూనే ఉంది. ఫలితంగా పచ్చటి చెట్లతో కళకళలాడుతున్న అడవులు అక్రమ వ్యాపారులకు వరంగా మారాయని చెప్పవచ్చు. ఇటీవల పరిగిలో హరితహారంలో మొక్కలు నాటే కార్యక్రమంలో పరిగి ఎమ్మెల్యే టి.రామ్మోహన్‌రెడ్డి అక్రమ తరలింపుపై అధికారులకు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రోజు పరిగి మీదుగా కలపతరలిపోతుందని, అధికారులు ఏం చేస్తున్నారు.? తాను పట్టుకోవాలా..? అని ప్రశ్నించిన సంగతి విదితమే. ఎమ్మెల్యే స్థాయి ప్రతినిధే కలప తరలింపుపై మాట్లాడారంటే కలప తరలింపు ఏ స్థాయిలో ఉందో ఇట్టే తెలుస్తుంది. పరిగిఫారెస్ట్ రేంజ్ పరిధిలో కులకచర్ల, దోమ, పరిగి మండలాలు ఉన్నాయి. వీటి పరిధిలో 7,590 హెక్టార్ల అటవి ప్రాంతం ఉంది. వికారాబాద్ రేంజి పరిధిలోకి వచ్చే పూడూరు మండలంలో మూడు వేల హెక్టార్ల వరకు ఉంటుంది. వీటిని సంరక్షించేందుకు మూడు సెక్షన్‌లు, 8 బీట్లుగా విభజించారు. వీరి ఆధ్వర్యంలో అడవుల పర్యవేక్షణ కొనసాగాల్సి ఉంటుంది. అయితే అధికారులు మాత్రం తమకేమీ పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారనే విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. కలప వ్యాపారులు, అధికారులు కుమ్మక్కై, లక్షల విలువ చేసే కలపను యథేచ్ఛగా కొల్లగొడుతున్నారు.

యథేచ్ఛగా తరలుతున్న కలప...

పరిగి ఫారెస్ట్ రేంజ్ పరిధిలో అనుమతి లేకుండా పొలాల్లోనే కాకుండా అవకాశం ఉన్న చోటల్లా విలువైన కలప రోజుకింతా నరికివేతకు గురవుతోంది. అధికారుల అలసత్వాన్ని ఆసరగా చేసుకుని చెట్లను నరికి వేస్తున్నారు. అడవుల్లో ఉన్న టేకు, ఇప్ప, మద్ది, నాగోరు, బిట్లు వంటి చెట్లను గుట్టు చప్పుడు కాకుండా నరికిరాత్రి తరలిస్తున్నారు. పరిగి మండలం గడిసింగాపూర్, రంగంపల్లి, నస్కల్, ఇబ్రహీంపూర్, కులకచర్ల మండలం అనంతసాగర్, ముజాహిద్‌పూర్, చాకల్‌పల్లి, పీరంపల్లి, దోమ మండలం తిమ్మాయిపల్లి, ఊటుపల్లి, కిష్టాపూర్, పూడూరు మండలం దామగుండం ప్రాంతాల నుంచి కలప మాయవుతున్నది. పైసా పెట్టుబడి లేకుండా అక్రమ వ్యాపారంతో కాసులు పండించుకుంటున్నారు. ఈ ప్రైవేట్ చెట్లకు కూడా ఏలాంటి అనుమతి లేకుండా నరుకుతున్నారు. రైతుల పొలాల్లోని చెట్లు కూడా అనుమతి లేకుండా ఇష్టారాజ్యంగా నరికివేతకు పాల్పడుతున్నారు. నిత్యం 10నుంచి 15 లారీల వరకు ఆయా ప్రాంతాల నుంచి కలపను నగరానికి చేరవేస్తున్నారు. పగలంతా లారీలను నింపి రాత్రి వేళల్లో చక్కగా జారుకుంటున్నారు. ఒకవైపు ప్రభుత్వం వనాల పెంపొందించుటకు కృషి చేస్తుంటే, మరోవైపు కంచ చేను మేస్తే కాపు ఏమి చేయగలడు. అన్న చందంగా వాటిని కాపాడాల్సిన అధికారులు అక్రమార్కుల చంకలో చేరి వారికి చేయూతనం దిస్తున్నారు. నామ్‌కేవాస్తేగా గత శనివారం దోమ మండలం బొంపల్లిలో ఓ కలప లారీని పట్టుకుని కేసు నమోదు చేసి చేతులు దులుపుతున్నారు. ఇలా అధికారుల కనుసన్నల్లో అక్రమ కలప తరలిస్తున్న పట్టించుకోవడం లేదన్న విమర్శలు వ్యక్తం చేస్తున్నారు.



శనివారం రాత్రి పట్టుబడిన కలప లారీ

అక్రమార్కుల వల్లే.....

ఒక కలపే కాదు, పరిగి, దోమ, కులకచర్ల మండలాల్లోని అటవీ ప్రాంతం నుంచి ఇసుక అక్రమ రవాణా యథేచ్ఛగా కొనసాగుతుంది. ఒక వైపు చెట్లు, మరోవైపు ఇసుక, మట్టి అక్రమంగా తరలిస్తున్న ఎవరూ పట్టించుకోవడం లేదు. వ్యాపారులు ఇచ్చే అమ్యామ్యాలను స్వీకరిస్తూ అటవీఅధికారులు కలప అక్రమ రవాణాను పట్టించుకోవడం లేదు. పగటి వేల కట్టెల వ్యాపారం నిర్వహించే వారి నుంచి అటవీ అధికారులకు మాముళ్లు అందుతున్నాయనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. కలప అక్రమ వ్యాపారుల నుంచి అటవీ శాఖ అధికారులు లక్షల్లో మాముళ్లు అందుతున్నాయనే ఆరోపణలు బాహటంగా వినిపిస్తున్నాయి. అటవీ ప్రాంతంలోని కలప తరలింపు అటుంచితే, రైతుల వ్యవసాయ పొలాల్లోని చెట్లను నరకాలంటే కూడా అనుమతి కచ్చితంగా పొందాల్సి ఉంటుంది. అయితే ఇక్కడి అధికారులుగానీ, కలప వ్యాపారులుగానీ నియమ నిబంధనలేమి పట్టించుకోరు. కలపను అక్రమంగా తరలింపులో అధికారుల ప్రమేయంతోనే కొనసాగుతుందనే ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. క్షేత్రస్థాయిలో బీట్ ఆఫీసర్, ఎఫ్ఎస్ఓ,ఎఫ్ఆర్ఓ,ఆపై అధికారుల వరకు మాముళ్లు ఉండడంలో ఈ వ్యాపారం సవ్యంగా సాగుతోంది. ఈ విధంగా కలప వ్యాపారులు నెలవారీ మాముళ్లు లక్షల్లో ఉన్నాయంటే వ్యాపారం ఏ స్థాయిలో జరుగుతుందో అర్థం అవుతోంది. కలప వ్యాపారం చేసే వారందరికీ ఓ వ్యక్తి మోకదామ్‌గా ఉండి వసూలు చేసి అధికారులకు అప్పచెబుతున్నారనే ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి.



తాండూరులో ఎస్ఎల్ఎఫ్ గ్రూపు సభ్యులతో సమావేశమైన మున్సిపల్ ప్రత్యేకాధికారి, కమిషనర్

మరో నాలుగు రోజులే..

తాండూరు : స్వచ్ఛ భారత్ కింద తాండూరు పట్టణంలో వందశాతం మరుగుదొడ్ల నిర్మాణ లక్ష్యానికి ఇంకా నాలుగురోజుల గడువు మాత్రమే మిగిలి ఉండటంతో బల్దియా అధికారులు వార్డుల బాటపట్టారు. లక్ష్యం పూర్తి చేయించేందుకు మేడ్చల్ మున్సిపల్ కమిషనర్ రాంరెడ్డిని తాండూరు ఉన్సిపల్ ప్రత్యేకాధికారిగా నియమించారు. ఆగస్టు 2015లో స్వచ్ఛభారత్, స్వచ్ఛ తెలంగాణ, స్వచ్ఛ తాండూరు పేరిట ప్రతి ఇంటికి మరుగుదొడ్డు నిర్మించేందుకు గాను ఒక్కొక్క లబ్ధిదారుడికి రెండదశల్లో రూ.12వేలు చెల్లించేందుకు నిర్ణయించారు. మొత్తం 1340 మరుగుదొడ్లు నిర్మించేదుకు లబ్ధిదారులు ఎంపిక చేశారు. అయితే ఇప్పటి వరకు 900 వ్యక్తి గత మరుగుదొడ్ల నిర్మాణం పూర్తి కాగా, 200 మరుగుదొడ్ల నిర్మాణం వివిధ దశల్లో ఉంది. వ్యక్తిగ గత మరుగుదొడ్లు నిర్మించుకున్న వారికి ఒక్కొక్కరికి రూ.12వేల చొప్పన 1340 మంది లబ్ధిదారులకు రూ.1కోటి 5లక్షల 12వేలు చెల్లించారు. వివిధ దశల్లో ఉన్న 200 మరుగుదొడ్ల నిర్మాణదారులకు రూ.1లక్ష చెల్లించారు. వార్డు నెంబర్ 10, 12, 24, 27 వార్డుల్లో లబ్ధిదారులు పూర్తిస్థాయిలో వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం పూర్తి కాగా, 8వ వార్డులో 135 లక్ష్యంకు 64, వార్డునెంబర్ 19లో 58కి గాను 24 వ్యక్తిగత మరుగుదొడ్లు మాత్రమే నిర్మాణం జరిగాయి. వ్యక్తి మరుగుదొడ్ల నిర్మాణానికి ఈనెల 12 తేదీ చివరి గడువు ఉండగా, 12వ తేదీ వరకు వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకుంటే ఈనెల 12 నుంచి 15వ తేదీ వరకు మున్సిపాలిటీ ప్రత్యేక చొరవ చూపి నిర్మాణ పనులు ప్రారంభించాలని మున్సిపల్ ఉన్నతాధికారుల నుంచి ఆదేశాలు జారీ కావడం జరిగింది. వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణానికి ఎస్ఎల్ఎఫ్ మహిళ గ్రూపులను భాగస్వామ్యం చేసింది. గ్రూపు సభ్యులు వ్యక్తిగత మరుగుదొడ్లను సొంత డబ్బులతో నిర్మింపజేస్తే ఆట్టి డబ్బులను బల్దియా ఎస్ఎల్ఎఫ్ గ్రూపులకు చెల్లిస్తుంది. మున్సిపల్ కమిషనర్ సంతోష్‌కుమార్, ప్రత్యేకాధికారి రాంరెడ్డి బృందం వార్డుల వారీగా పర్యటించి వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం ఆవశ్యంపై అవగాన కల్పిస్తున్నారు.

లక్ష్యం పూర్తి...లేదంటే నిధులకు బ్రేక్

వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం పూర్తి జరిగితేనే మున్సిపాలిటీకి ఎస్ఎఫ్‌సీ, 14వ ఆర్థిక సంఘం నిధులు విడుదల చేస్తామని మున్సిపల్ ఉన్నతాధికారులు ఆయా మున్సిపాలిటీకి ఓరల్ ఆదేశాలు జారీ చేశారు. నిధుల కోసమై పాలకవర్గం, కౌన్సిలర్లు అధికారులు, లక్ష్యం పూర్తి చేయించేందుకు కృషి చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈనెల తర్వాత బహిరంగ మలమూత్ర విసర్జనను పూర్తిస్థాయిలో నిషేధించనున్నారు. బహిరంగ ప్రదేశాల్లో బహిర్భూమికి వెళితే జరిమానాలు విధించనున్నారు. బహిర్భూమికి ప్రజలు అధికంగా వెళ్లే ప్రాంతాలను గుర్తించారు. వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకోని వారి కుళాయి కనెక్షన్లు కట్ చేయనున్నారు. విద్యుత్ సరఫరా కట్ చేసేందుకు విద్యుత్ శాఖకు లేఖ రాయనున్నారు.

కూకట్‌పల్లి రైతు బజార్ ధరలు

కేపీహెచ్‌బీ కాలనీ : జేఎన్‌టీయూ రోడ్డులోని కూకట్‌పల్లి రైతుబజార్ ధరలు కేజీలు.. రూపాయల్లో.. టమోట 39, వంకాయ 23, బెండ 21, పచ్చిమిర్చి 33, బజ్జి మిర్చి 23, కాకర 20, బీర 18, క్యాబేజీ 15, బీన్స్ 43, క్యారెట్ 48, క్యాలిఫ్లవర్ 18, దొండ 15, చిక్కుడు 43, గోకర కాయ 23, బీట్‌రూట్ 27, క్యాప్సికమ్ 41, ఆలుగడ్డ 14, కీర 13, దోస 18, సొర 17, పొట్ల 15, కంద 21, ఉల్లిపొరక 53, ఉల్లిగడ్డ 28, మామిడి 10-12, అరటి 08-09, చామగడ్డ 23, ముల్లంగి 06-07, మొరంగడ్డ 28, గుమ్మడి 13, నిమ్మకాయలు డజను 12-16, మునగ 05-06 పైన పేర్కొన్న ధరలు ఈ రోజు ఉదయం 9 గంటల వరకు అందుబాటులో ఉంటాయి.

బోనాలకు ముస్తాబవుతున్న గడిమైసమ్మ ఆలయం


గడిమైసమ్మ అమ్మవారు, విద్యుత్ కాంతులతో గడిమైసమ్మ, విద్యుత్ దీపాలతో స్వాగత ద్వారం

మేడ్చల్ : ప్రజల కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లి, మహిమాన్వితం గల దైవం, పిలిస్తే పలికే ఆరాధ్యా దేవతగా ప్రసిద్ధిగాంచిన మేడ్చల్ గడిమైసమ్మ తల్లి శ్రావణమాస బోనాల పండుగను ఈ నెల 13న ఆదివారం నిర్వహిస్తున్నట్లు దేవస్థాన కమిటీ తెలిపింది. బోనాల పండుగకు మేడ్చల్ మండలంలోని పలు గ్రామాల ప్రజలతోపాటు పరిసర మండలాల ప్రజలు పెద్దఎత్తున తరలివస్తారు. ఈ సందర్భంగా భక్తులు వివిధ రూపాల్లో అమ్మవారికి మొక్కులు చెల్లించుకుంటారు. గడిమైసమ్మ బోనాల సందర్భంగా పట్టణమంతా పండుగ శోభను సంతరించుకుంది. బోనాలను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు ఆలయ కమిటీ భారీ ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. గడిమైసమ్మ ఆలయాన్ని సుందరంగా తీర్చిదిద్దడంతోపాటు పెద్దఎత్తున విద్యుత్ దీపాలతో అలంకరించారు. రంగురంగులతో సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. మేడ్చల్ జాతీయరహదారిపై భారీ అమ్మవారి స్వాగత తోరణాన్ని ఏర్పాటు చేశారు.

దేదీప్యమానంగా వెలుగుతున్న అఖండ జ్యోతి

ఎంతో ప్రసిద్ధిగాంచిన గడిమైసమ్మ భక్తులు కోరిన కోర్కెలు తీర్చే కొంగుబంగారంగా కొలుస్తుంటారు. సుమారు 50 సంవత్సరాల క్రితం మేడ్చల్ తహసీల్దార్‌గా విధులు నిర్వహిస్తున్న డి.కె.రామారావుకు కలలో అమ్మవారు కనిపించి ఆలయాన్ని నిర్మించాలని కోరిందట.

దీంతో తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో ఓ మూలన చిన్నపాటి గుడిని నిర్మించి అమ్మవారి విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. అప్పటి నుంచి అమ్మవారి అనుగ్రహంతో ఆలయం దినదినాభివృద్ధి చెందుతూ భక్తుల పాలిట కల్పవల్లిగా విరాజిల్లుతోంది. ఆలయం మరో విశిష్టత 1993లో స్థాపించిన అఖండ జ్యోతి నేటికీ దేదీప్యమానంగా వెలుగుతూనే ఉంది. ఇది అమ్మవారి కృపకు నిదర్శనమని భక్తుల ప్రగాఢ నమ్మకం. ప్రతి సంవత్సరం శ్రావణమాసంలో గడిమైసమ్మ బోనాలను నిర్వహించడం ఆనవాయితీ. బోనాల పండుగలో భాగంగా ఆదివారం ఉదయం 5 గంటలకు అమ్మవారికి అభిషేకం, 8 గంటలకు సహస్రనామార్చన, కుంకుమార్చన, సాయంత్రం ఆలయం నుంచి తొట్టేల ఊరేగింపు, భక్త బృందంచే భజన కార్యక్రమాలు ఉంటాయి. ఫలహార బండ్ల ప్రదక్షణ తదితర కార్యక్రమాలతో పాటు మహిళలు పెద్దఎత్తున భక్తిశ్రద్ధలతో అమ్మవారికి బోనాలను సమర్పిస్తారు.



తహసీల్దార్ కార్యాలయాన్ని ముట్టడించిన ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు

ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో
తహసీల్దార్ కార్యాలయం ముట్టడి

మేడ్చల్ రూరల్ : ఎస్సీ వర్గీకరణకు తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లాలని డిమాండ్ చేస్తే మంగళవారం ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు మేడ్చల్ తహసీల్దార్ కార్యాలయాన్ని ముట్టడించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ కార్యాలయం వద్ద ఎమ్మార్పీఎస్ నేతలు ఆందోళన నిర్వహించారు. ఎస్సీ వర్గీకరణ చేపట్టేంతవరకు ఆందోళన కార్యక్రమాలు చేపడతామన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పరుశరాములు, యాదయ్య, శ్రీనివాస్, నరేందర్, శేఖర్, స్వామి, నర్సింగ్, రాజారామ్, సుధాకర్, రమేష్‌బాబు, కృష్ణ, అనిల్, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు క్రీడల్లో రాణించాలి
ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు మోహన్‌రెడ్డి


అండర్ -14, 17 క్రీడలకు ఎంపికైన విద్యార్థులు

మేడ్చల్ రూరల్ : విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు అమరం మోహన్‌రెడ్డి అన్నారు. మంగళవారం ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో అండర్-14, 19 క్రీడలకు ఎంపికైన విద్యార్థులను ఆయన అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు శంకర్‌నాయక్, నరేందర్, గోపాల్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

టీఆర్ఎస్‌వీ సభ్యత్వ నమోదు...

మేడ్చల్ : టీఆర్ఎస్‌వీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని మేడ్చల్ మండలంలో ముమ్మరంగా నిర్వహిస్తున్నారు. మండల పరిధిలోని ఇంజనీరింగ్ కాలేజీలు, జూనియర్, డిగ్రీ కాలేజీల్లో ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నారు. మంగళవారం మేడ్చల్ పట్టణంలోని పాలిటెక్నిక్ కాలేజీలో టీఆర్ఎస్‌కేవీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా 600 మంది విద్యార్థులకు సభ్యత్వాన్ని అందజేశారు. కార్యక్రమంలో మోనార్క్, కార్తీక్, ప్రవీణ్, వెంకట్ , సాయికుమార్, చందు, వినయ్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.


విద్యార్థులకు సభ్యత్వం ఇస్తున్న టీఆర్ఎస్‌వీ నాయకులు


నూతన్‌కల్‌లో సర్వే నిర్వహిస్తున్న రెవెన్యూ అధికారులు

భూవివరాలు సేకరిస్తున్న రెవెన్యూ అధికారులు

మేడ్చల్ రూరల్ : ప్రభుత్వ ఆదేశాల మేరకు మేడ్చల్ మండలంలో భూక్రమబద్ధీకరణ పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. మండలంలోని డబిల్‌పూర్, సోమారం, కండ్లకోయ, నూతన్‌కల్ తదితర గ్రామాల్లో రెవెన్యూ అధికారులు ఇంటింటికి తిరుగుతూ రైతుల నుంచి భూ వివరాలను సేకరిస్తున్నారు. రెవెన్యూ అధికారులు వివరాలు సేకరించి మాన్యువల్‌గా పొందుపరుస్తున్నారు. నూతన్‌కల్ గ్రామంలో వీఆర్వో వెంకటేష్‌గౌడ్ ఆధ్వర్యంలో ఇంటింటికి తిరుగుతూ వివరాలను సేకరిస్తున్నారు.

బస్తీల్లో వైద్య శిబిరాల ఏర్పాటుకు చర్యలు : కార్పొరేటర్

కూకట్‌పల్లి : రెమిడీ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఆటోడ్రైవర్లకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించేందుకు రూపొందించని కూపన్లను కార్పొరేటర్ సతీష్‌గౌడ్ మంగళవారం పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. బస్తీల్లో తరచూ వైద్యశిబిరాలు ఏర్పాటుకు చర్యలు తీసుకొంటానన్నారు. కార్యక్రమంలో రెమిడీ ఆసుపత్రి వైద్యులు డా. శ్రీధర్, నాయకులు దత్తరావు, భిక్షపతి, అఫ్జల్, సుదర్శన్‌రెడ్డి పాల్గొన్నారు.

‘రాష్ట్రంలోనే అతిపెద్ద సంఘం పీఆర్టీయూ’


మాట్లాడుతున్న మధుసూదన్‌రెడ్డి

మేడ్చల్ : ప్రోగ్రెసీవ్ రికగ్నైజ్డ్ టీచర్స్ యూనియన్ మేడ్చల్ మండల శాఖ సర్వసభ్య సమావేశాన్ని మంగళవారం మేడ్చల్ పట్టణంలోని రైల్వే స్టేషన్ ప్రాథమికోన్నత పాఠశాలలో నిర్వహించారు. సమావేశంలో ముఖ్య అతిథిలుగా మేడ్చల్ మార్కెట్ కమిటీ ఛైర్మన్ సత్యనారాయణ, మల్లికార్జునస్వామి, పీఆర్‌టీయూ మేడ్చల్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు రమేష్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి, రాష్ట్ర అసోసియేట్ నాయకులు మోహన్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. మండలంలోని గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు, వివిధ మండలాల అధ్యక్ష, కార్యదర్శులు, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు. సమావేశంలో జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ జీవోలు సాధించే సంఘం పీఆర్‌టీయూ అనీ, రాష్ట్రంలోనే అతి పెద్ద సంఘమన్నారు. సర్వీస్‌రూల్స్, మహిళలకు 90 రోజుల ఛైల్డ్ కేర్ సెలవులు, పీఆర్‌సీ బకాయిలు, తదితర సమస్యలపై పోరాడింది పీఆర్‌టీయూ అని చెప్పారు. అనంతరం మండల నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఆర్.మధుసూదన్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా కె.రాజశేఖర్‌రావు, అసోసియేట్ అధ్యక్షుడిగా జి.టాటబాబు, మహిళా ఉపాధ్యక్షులుగా జి.రజిత, ఝాన్సీరాణి, ఆర్.జ్యోతి, కార్యదర్శులుగా పి.కరుణశ్రీ, కె.శిరీషరెడ్డి, సక్కుభాయి, ఉపాధ్యక్షులుగా తవిటి నాయుడు, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా కె.బాపురెడ్డి, ఐ.జ్యోతి, ఆర్.రవీందర్‌రెడ్డి, సిహెచ్.రాజయ్యలను ఎన్నుకున్నారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని సన్మానించారు.

17 నుంచి పిల్లలకు రూబెలా వ్యాక్సిన్ పంపిణీ

దుండిగల్ : ఒకటో తరగతి నుంచి పదో తరగతి వరకు చదువుతున్న విద్యార్థులకు ఈ నెల 17వ తేదీ నుంచి వచ్చే నెల 23 వరకు రూబెలా వ్యాక్సిన్‌ను వేయాలని కుత్బుల్లాపూర్ మండల ఎంపీపీ, ఎంపీడీవో అరుణ కోరారు. రూబెలా వ్యాక్సిన్‌ను వేసే విషయంపై మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం ఏఎన్ఎంలు, ఆశావర్కర్లతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. సమావేశంలో వారు మాట్లాడుతూ వ్యాక్సిన్ వేసే విషయంపై అందరికీ అవగాహన కల్పించాలని సూచించారు. ఈ సమావేశంలో డాక్టర్ నిర్మల, మండల విద్యాధికారి ఆంజనేయులు, ఎంఎల్‌వో రమేష్ తదితరులు పాల్గొన్నారు.

నిరుద్యోగులకు ఉపాధిలో శిక్షణ తరగతులు

దుండిగల్ : మేడ్చల్ జిల్లా మల్కాజిగిరిలోని గ్రామీణ ప్రాంత నిరుద్యోగ యువతి, యువకులకు 90 రోజుల పాటు ఉపాధి అవకాశాలు కల్పించడం కోసం శిక్షణ ఇస్తున్నట్లు కుత్బుల్లాపూర్ ఎంపీడీవో అరుణ తెలిపారు. నిరుద్యోగ యువతి, యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. ఇంగ్లీష్, వర్క్ రెడీనెస్, కంప్యూటర్ బేసిక్ ఫంక్షన్స్, కమ్యూనికేషన్ స్కిల్స్, వ్యక్తిగత డెవలప్‌మెంట్ వంటి వివిధ రకాల నైపుణ్యాలపై శిక్షణ ఉంటుంది. శిక్షణ సమయంలో ఉచిత భోజనం, యునిఫాం, వసతి సౌర్యాలు కల్పించనున్నారు. ఘట్‌కేసర్ మండల మహిళ సమాఖ్య భవనంలో ఈ శిక్షణ ఉంటుందని ఆమె చెప్పారు. శిక్షణకు వచ్చేవారు ఎస్ఎస్‌సీ మెమో, ఆధార్‌కార్డు, రేషన్‌కార్డు, బ్యాంకు ఖాతా పాస్‌బుక్ జిరాక్స్‌లతో పాటు, నాలుగు పాస్‌పోర్ట్ ఫొటోలు తీసుకురావలసి ఉంటుంది. 18 సంవత్సరాలు నుంచి 25 సంవత్సరాలలోపు వారు 10వ తరగతి పాసై ఉండాలి. మరిన్ని వివరాల కోసం 7981653631, 9063115618, 8099563620 నెంబర్లకు సంప్రదించవచ్చు.

రేపు ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ

- నులిపురుగుల నివారణకు చర్యలు
- జిల్లాలో 1నుంచి19సంవత్సరాల వారు 8,99,647 మందిగా గుర్తింపు

కీసర రూరల్ : చిన్నారులు ఎదుగుతోన్న దశలోనే రక్తహీనతకు గురవుతున్నారు. నులిపురుగులు(నట్టల)ఉన్న పిల్లలు పోషకాహారం లోపంతో పాటు రక్తహీనతతో ఆలిసిపోతున్నారు. శారీరక, మానసిక అభివృద్ధిలోనూ మందకొడిగా ఉంటారు. ఈ నేపథ్యంలో 1నుంచి19 సంవత్సరాల వయస్సు గల వారందరిలో నులిపురుగుల నివారణకు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఆగస్టు10న నులి పరుగుల నివారణ దినోత్సవం సందర్భంగా జిల్లా వ్యాప్తంగా ఆల్బెండజోల్ మాత్రలు వేసేందుకు జిల్లా వైద్యశాఖ అధికారులు తగిన చర్యలు తీసుకుంటున్నారు. ఈ మాత్రలు సంవత్సర వయసు పిల్లల నుంచి 19 సంవత్సరాల వయసు గల వారికి వేయించేందుకు పీహెచ్‌సీల వారీగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షించేందుకు జిల్లాలో నాలుగు రాపిడ్ రెస్పాన్స్ టీమ్‌లను ఏర్పాటు చేశారు. జిల్లాలోని అన్ని ఆస్పత్రుల్లో వైద్య సిబ్బంది అందుబాటులో ఉంచారు. జిల్లాలో సంవత్సరం నుంచి 19 సంవత్సరాల వయస్సు గల వారు మొత్తం 8,99,647 మందిని గుర్తించారు. వీరందరికీ రేపు ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో, కళాశాలల్లో, అంగన్‌వాడీ కేంద్రాల్లో మాత్రలు ఉచితంగా వేయనున్నారు. నులి పురుగుల నిర్మూలన కార్యక్రమంలో జిల్లాలోని ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశవర్కర్స్, వైద్య సిబ్బంది పాఠశాలల్లో పిల్లలకు మాత్రలు వేయనున్నారు. గురువారం మాత్రలు వేసుకోని పిల్లలకు తిరిగి ఈ నెల 23న వేసేందుకు వైద్యాధికారులు చర్యలు తీసుకుంటున్నారు. నులి పురుగుల నివారణకు వైద్యులు పలు సూచనలు చేశారు.

అదనపు బాధ్యతలు మాకొద్దు!

హైదరాబాద్ సిటీ, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి): హైదరాబాద్‌లో భూ పరిరక్షణ బాధ్యతను అధికారులు విస్మరించారు. ఐదుగురు డిప్యూటీ కలెక్టర్లకు ఆ బాధ్యతలు అప్పగించినా ఆశించిన లక్ష్యం నెరవేరడంలేదు. అదనపు బాధ్యతలు తమవల్ల కాదని ముగ్గురు అధికారులు చేతులెత్తేశారు. భూ పరిరక్షణ కోసం గతంలో ప్రత్యేకంగా విభాగాన్ని ఏర్పాటు చేశారు. అది ఇప్పుడు చురుగ్గా పని చేయడం లేదు. దాంతో మండలాల బాధ్యతను ఐదుగురికి అప్పగి స్తే భూ పరిరక్షణ బాగుంటుందని జిల్లా యంత్రాంగం భావించింది. ముగ్గురికి అదనపు బాధ్యతలు అప్పగించింది. అయినా భూముల రక్షణ దిశగా అడుగులు పడటం లేదు. తమ బాధ్యతలకే సమయంతా సరిపోతోందని.. అదనపు బాధ్యతలు తమవల్ల కాదని అధికారులు బాహటంగానే చెబుతున్నారు. ఇతర అదనపు బాధ్యతలైతే పెద్ద సమస్య కాదని, కీలకమైన భూ పరిరక్షణ బాధ్యత అంటే కష్టమని సన్నిహితులతో చెబుతున్నారు. కోట్ల విలువ చేసే భూమిని రక్షించేందుకు గతంలో ఏర్పాటు చే సిన ల్యాండ్ ప్రొటెక్షన్ విభాగానికి ఇద్దరు డిప్యూటీ కలెక్టర్లున్నారు. నగరంలో ప్రభుత్వ భూములు కబ్జాకు గురి కాకుండా రక్షించడం, ఆక్రమణ నిర్మాణాలు తొలగించడం వీళ్ల బాధ్యత. ఇటీవల వీరి బాధ్యతలను కుదిస్తూ మరో ముగ్గురు డిప్యూటీ కలెక్టర్లకు భూ పరిరక్షణ బాధ్యతలను అదనంగా కేటాయించారు. అయినప్పటికీ భూపరిరక్షణ పనులు నత్తనడకన సాగుతున్నాయి. అదనంగా ముగ్గురికి బాధ్యతలు అప్పగించి నెల రోజులు గడుస్తున్నా... ఎలాంటి ఫలితా లు కనిపించడం లేదు.

కేసీఆర్ పర్యటన విజయవంతం

● సీఎం ప్రోగ్రామ్ సైడ్‌లెట్స్

శామీర్‌పేట/శామీర్‌పేట రూరల్: శామీర్‌పేట మండలం మూడుచింతలపల్లి గ్రామంలో మంగళ వారం సర్పంచ్ వంగ పద్మాలక్ష్మారెడ్డి అధ్యక్షతన భారీ ఎత్తున గ్రామసభ జరిగింది. ఈ సభకు ముఖ్య అతిథిగా రాష్ట్ర సీఎం కేసీఆర్ విచ్చేశారు. కాగా మధ్యాహ్నం 12.30 గంటలకు ఆ సభ వేదికపై సీఎం కేసీఆర్ రావడంతో ప్రజలు హర్షధ్వానాలు మారు మోగాయి. కాగా సీఎంతో గ్రామసభ మధ్యహ్నం 1.23 గంటలకు ముగిసింది. ముఖ్య అతిది సీఎంతో నిర్వహించిన ఈ గ్రామసభలో లోటుపాట్లు లేకుండా విజయవంతంగా కొనసాగింది.

విలపించిన కేశ్వాపూర్ సర్పంచ్ సుశీలనాగేష్

కాగా గ్రామసభ ముగిసిన తర్వాత సీఎం కేసీఆర్ సభ ప్రాంగణం చివర రాగానే అక్కడ మండలంలోని కేశ్వాపూర్ గ్రామసర్పంచ్ దాసరి సుశీలానాగేష్ సీఎంను చూసి విలపించారు. సీఎం ఆ సర్పంచ్ కన్నీరు చూసి ఏమిటి అని అడిగారు. మాది మారుమూల గ్రామం సమస్యలు చాలా వున్నాయి సార్.. అభివృద్ధికి నిధులు లేవని ఆ బాధిత సర్పంచ్ సీఎం కేసీఆర్‌కు వివరించారు. అమ్మా మీకు భరోసాగా నేనున్నాను నీవేమి బాధపడోద్దు అని సీఎం ఆ బాధిత సర్పంచ్ సుశీలను ఓదార్చారు. త్వరలో మండల కేంద్రం శామీర్‌పేటలో పెట్టె గ్రామసభలో వేదికపై ఈ సర్పంచ్ సుశీలను కూర్చోపెట్టాలని సీఎం ఎమ్మెల్యే సుదీర్‌రెడ్డిని ఆదేశించారు.

అలియాబాద్‌లో సీఎంను ఆపిన మహిళలు

హైదరాబాద్ నుంచి శామీర్‌పేట మీదుగా మూడు చింతలపల్లిలో నిర్వహించె గ్రామ సభకు విచ్చేస్తున్న సీఎం కేసీఆర్ కాన్వాయ్‌ను మార్గమధ్యంలో ఉన్న అలియాబాద్ గ్రామం వద్ద సర్పంచ్ గౌరికుమారి ఆధ్వర్యంలో ఆ గ్రామ మహిళలు, నాయకులు, గ్రామస్థులు దాదాపు 200 మంది కలిసి జైజై సీఎం కేసీఆర్ అంటూ నినాదాలు చేస్తు ఆపారు. దీంతో సీఎం కేసీఆర్ స్పందిస్తూ అక్కడ కారులో నుంచి దిగి గ్రామ ప్రజల వద్దకు వచ్చి ఎమిటి అని అడిగారు. మా గ్రామం లో సమస్యలు చాలా వున్నాయని, వాటిని సానూకులంగా పరిష్కరిం చాలని వారు సీఎంకు మొరపెట్టుకున్నారు. ఈ విషయంపై సీఎం స్పందిస్తూ త్వరలో శామీర్ పేటలో గ్రామసభను పెట్టి మీ గ్రామ సమస్యలను పరిష్కరిస్తానని సీఎం వారికి భరోసా ఇచ్చారు. ఆ గ్రామసభలో మీ గ్రామ సమస్యలపై మాట్లాడుతానని సీఎం ఆ గ్రామస్థులకు హామీ ఇచ్చారు.



బందోబస్తు నిర్వహిస్తున్న భద్రతా సిబ్బంది

జగ్గంగూడలో ..

అనంతరం అలియాబాద్ నుంచి మూడు చింతలపల్లి గ్రామసభను వస్తున్న సీఎం కాన్వాయ్‌ను జగ్గంగూడ గ్రామం వద్ద టీఆర్ఎస్ నాయకులు నాగరాజు వంద మంది గ్రామస్థులతో కలిసి సీఎం కారును ఆపారు. దీంతో సీఎం కేసీఆర్ స్పందిస్తు కారు లోంచి దిగి ఆ గ్రామస్థుల వద్దకు వచ్చి విచారించారు. మాగ్రామంలో సమస్యలు చాలవున్నాయి వాటిని పరిష్కరించాలని ఆ గ్రామస్థులు సీఎంకు విన్నవించారు. పంద్రాగస్టు తర్వాత శామీర్‌పేటలో గ్రామసభ పెడ్తాను అప్పుడు మనం మాట్లాడుకుందాం అని సీఎం కేసీఆర్ వారికి సర్ధి చెప్పారు. అలాగే తర్వాత పోతారం చౌరస్తా వద్ద నారాయణ పూర్ సర్పంచ్ బుద్ది భాగ్యలక్ష్మి ఆధ్వర్యంలో నారాయణపూర్, పోతారం, అనంతారం గ్రామస్థులు సీఎం కాన్వాయ్‌ను ఆపారు. సీఎం కేసీఆర్ ఆ కారులోంచి దిగి వారి వద్దకు వచ్చి ఏమిటి మీ సమస్య అని అడిగారు. మా సమస్యలను పరిష్కరించాలని వారు సీఎంకు మొరాఎట్టుకున్నారు. పంద్రాగస్టు తర్వాత శామీర్‌పేటలో గ్రామ సభను పెట్టి మీ సమస్యలను పరిష్కరిస్తానని వారికి భరోసా ఇచ్చారు.



సభకు హాజరైన ప్రజాప్రతినిధులు

వీరారెడ్డికి నివాళి

తర్వాత అక్కడి నుంచి మండలంలోని మూడుచింతలపల్లి గ్రామ ప్రధాన చౌరస్తాలో ఉన్న తెలంగాణ పోరాట యోధుడు పూర్వపు మేడ్చల్ సమితి అధ్యక్షుడు కామిడి వీరారెడ్డి విగ్రహానికి సీఎం కేసీఆర్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

శంకుస్థాపనలు

అనంతరం అక్కడి నుంచి మూడుచింతలపల్లిలో నిర్వహించిన గ్రామసభలో ముఖ్య అతిథిగా సీఎం కేసీఆర్ పాల్గొన్నారు. తర్వాత అక్కడి నుంచి లక్ష్మాపూర్ గ్రామంలో రూ.75 లక్షల సీఎం నిధులతో నూతన మల్టిపర్పస్ పెద్ద హలు నిర్మాణానికి సీఎం కేసీఆర్ లాంఛనంగా శిలాఫలకం వేసి శంఖుస్థాపన చేశారు. అలాగే అంతకు ముందు కేశవరం గ్రామంలో కూడ రూ. 25 లక్షల సీఎం ప్రత్యేక నిధులతో గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి గాను సీఎం కేసీఆర్ లాంఛనంగా శిలాఫలకం వేసి శంకుస్థాపన చేశారు.

కార్యక్రమాల్లో పాల్గొన్నవారు

శామీర్‌పేట మండలంలో మంగళవారం ముఖ్య అతిథిగా రాష్ట్ర సీఎం కేసీఆర్ పర్యటనలో రాష్ట్ర, జిల్లా మండల స్థాయిలకు చెందిన పలువురు మంత్రులు, అధికారులు, కలెక్టర్ పాల్గొన్నారు. మండలంలో నిర్వహించిన పలు కార్యక్రమాల్లో సీఎం కేసీఆర్‌తో పాటు రాష్ట్ర రవాణ శాఖ మంత్రి మహేందర్‌రెడ్డి, రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి లక్ష్మారెడ్డి, ఎంపీ చామకూర మల్లారెడ్డి, ఎమ్మెల్యేలు సుధీర్‌రెడ్డి, క్రిష్ణారావు, వివేక్, ఎమ్మెల్సీలు పల్లా రాజేశ్వర్‌రెడ్డి, శంభీపూర్ రాజు, ఎంపీపీ చంద్రశేఖర్, జడ్పీటీసీ బాలేష్, ప్రణాళిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు నిరంజన్‌రెడ్డి, రాష్ట్ర హరితహరం ప్రత్యేక అదికారి వర్గీస్, రాష్ట్ర సీఎం ఆఫీస్ కార్యదర్శి స్మితాసభర్వాల్, రాష్ట్ర విద్యుత్ శాఖ ఎండీ శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ ఎంవీ రెడ్డి, డీపీవో సురేష్ మోహన్, డీఆర్‌డీఓ కౌటిల్యారెడ్డి, జేసీ దర్మారెడ్డి, సైబారాబాద్ పోలీసు కమీషనర్ సందీప్‌శౌండిల్యా, ఆర్డీవో హనుమంతరెడ్డి, తహసీల్దార్ శ్రీకాంత్‌రెడ్డి, ఇన్‌ఛార్జి ఎంపీడీవో మల్లికార్జున్ పాల్గొన్నారు.

సివరేజ్ సంస్కరణలపై ప్రధాని కార్యాలయం ఆరా..!

- వాటర్‌బోర్డు ఎండీకి ఫోన్
- జాతీయ స్థాయిలో పాపులర్ మినీ ఎయిర్‌టెక్ యంత్రాలు
- మ్యానువల్ స్కావెంజింగ్ తొలగింపు వివరాలడిగిన అధికారులు

హైదరాబాద్ సిటీ, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి): సివరేజ్ నిర్వహణలో వాటర్‌బోర్డు తీసుకొస్తున్న సంస్కరణలు జాతీయ స్థాయిలో పాపులర్ అవుతున్నాయి. ఇరుకు గల్లీల్లో మురుగు పైపులైన్‌లను క్లీన్ చేసేందుకు సంస్థ అందుబాటులోకి తీసుకువచ్చిన మినీ ఎయిర్ టెక్ యంత్రాల (జెట్టింగ్ మిషన్) పనితీరుపై మంగళవారం ప్రధానమంత్రి కార్యాలయం ఆరా తీసింది. మెరుగైన పారిశుధ్య నిర్వహణకు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు..? వాటి ఫలితాలు ఎలా ఉన్నాయి..? తదితర వివరాలు తెలియజేయాలని ప్రధాని కార్యాలయం అధికారులు బోర్డు మేనేజింగ్ డైరెక్టర్ ఎం.దానకిషోర్‌కు ఫోన్ చేసినట్టు సమాచారం. స్వచ్ఛ భారత్‌ను ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న కేంద్ర ప్రభుత్వం పరిసరాల పరిశుభ్రతకు కారణమైన డ్రైనేజీల ఓవర్ ఫ్లో నియంత్రణపైనా ప్రత్యేక దృష్టి సారించింది. ఇందులో భాగంగానే గ్రేటర్‌లో విజయవంతమైన మినీ ఎయిర్‌టెక్ యం త్రాలను దేశ వ్యాప్తంగా కార్పొరేషన్లు, మునిసిపాల్టీల్లో అందుబాటులోకి తీసుకువచ్చే అంశాన్ని పరిశీలిస్తున్నట్టు తెలిసింది. ఈ క్రమంలో మినీ ఎయిర్‌టెక్ యంత్రాల పనితీరు, దశల వారీగా మ్యానువల్ స్కావెంజింగ్ తొలగింపు వంటివి ఎలా చేస్తున్నా రు..? సాధ్యమా..? సఫాయి కర్మచారీలతో కలిసి పని చేస్తున్న వివరాలు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా తెలియజేయాలని కోరినట్టు తెలిసింది. గ్రేటర్‌లో అంతకుముందు 54 పెద్ద ఎయిర్‌టెక్ యంత్రా లు ఉండేవి. ప్రధాన రహదారులు మినహా.. ఇరుకు గల్లీల్లోకి ఆ వాహనాలు వెళ్లే అవకాశం ఉండేది కా దు. ఆయా ప్రాంతాల్లో కార్మికులు డ్రైనేజీ పైపులైన్‌లు క్లీన్ చేసేవారు. పైపులైన్ల లోపలకు వెళ్లడం ప్ర మాదకరం కావడంతో మ్యానువల్ క్లీనింగ్‌తో మొ త్తం వ్యర్థాలు తొలగించడం సాధ్యం కాలేదు. దీంతో ఇరుకు వీధుల్లో కూడా యంత్రాల ద్వారా క్లీనింగ్ ప్రక్రియ చేపట్టేందుకు బోర్డు మినీ ఎయిర్‌టెక్ యం త్రాలను అందుబాటులోకి తీసుకువచ్చింది. గ్రేటర్‌లో 72 మినీ ఎయిర్‌టెక్ మిషన్లను అద్దె ప్రాతిపదికన తీసుకోవాలని భావించగా.. ఇప్పటి వరకు 66 యం త్రాలు అందుబాటులోకి వచ్చాయి. త్వరలో మరో ఆరు మిషన్లు అందుబాటులోకి రానున్నాయి. ఈ యంత్రాలకు రన్నింగ్ మీటర్‌కు రూ.11.70 చొప్పున చెల్లిస్తున్నారు. ఒక్కో రోజు ఒక యంత్రం కనీసం 500 మీటర్ల మేర వ్యర్థాలు తొలగించాలన్నది నిబంధన. ఈ లెక్కన ప్రతినెలా ఒక్కో యంత్రానికి సగటున రూ.2.10 లక్షలు చెల్లిస్తున్నారు. అన్ని యంత్రాలకు కలిపి నెలకు రూ.1.26 కోట్ల వరకు ఖర్చవుతోంది. ఏటా రూ.17 కోట్లు మినీ ఎయిర్‌టెక్ యం త్రాల ద్వారా క్లీనింగ్‌కు వెచ్చిస్తున్నారు. మిషన్లను అందుబాటులోకి తీసుకొచ్చేందుకు దానకిషోర్ ప్రత్యే క చొరవ తీసుకున్నారు.

ప్రత్యేక యాప్...

మినీ ఎయిర్‌టెక్ యంత్రాలను అత్యాధునిక సాం కేతిక పరిజ్ఞానంతో అనుసంధానించాలని బోర్డు నిర్ణయించింది. ప్రతీ మిషన్‌ను ఒక్కో టాబ్లెట్ పీసీతో అ నుసంధానం చేయనున్నారు. దీంతో ఆ యంత్రం ఎ క్కడ పని చేస్తుంది..? ఎంత మేర వ్యర్థాలు తొలగించింది..? ఎక్కడి నుంచి ఎటు వెళ్తుందన్న వివరాలు తెలుసుకోవచ్చు. టాబ్లెట్ పీసీలను యాప్‌తో అనుసంధానం చేయడం ద్వారా.. కేంద్ర కార్యాలయం నుంచి కూడా యంత్రాలు ఎక్కడ పని చేస్తున్నాయన్నది తెలుసుకోవచ్చు. ఒకటి, రెండు రోజుల్లో ఈ యాప్ అందుబాటులోకొచ్చే అవకాశం ఉంది.



అవార్డులు.. అభినందనలు...

వాటర్‌బోర్డుకు అవార్డులు, అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. సురక్షిత తాగునీరు సరఫరా చేస్తున్నందుకు ఇటీవల అంతర్జాతీయ ప్రమాణాల బ్యూరో (ఐఎస్ఓ) గుర్తింపు వచ్చిన విషయం విధితమే. వందల కిలోమీటర్ల దూరంలోని కృష్ణా, గోదావరి నుంచి తరలిస్తోన్న నీటిని అంతర్జాతీయ ప్రమాణాల ప్రకారం శుద్ధి చేస్తున్నట్టు ఐఎస్ఓ తేల్చింది. అనంతరం పబ్లిక్ రిలేషన్స్ సొసైటీ ఆఫ్ ఇండియా(పీఆర్ఎస్ఐ) పురస్కారమూ దక్కింది. నీటి శుద్ధి, సరఫరా విధానాలపై రూపొందించిన వీడియోకు ఈ గుర్తింపు వచ్చింది. దీనిపై పురపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి తారకరామారావు దానకిషోర్‌ను అభినందించారు. తాజాగా పారిశుధ్య నిర్వహణలో సంస్కరణలపై ప్రధాని కార్యాలయం ఆరా తీయడం సంస్థ ఇటీవలి కాలంలో మెరుగైన పనితీరుతో ముందుకు సాగుతుందనడానికి నిదర్శనం.

నేడు 'పట్నం'లో

జిల్లా టీమాస్ ఆవిర్భావ సభ

ఆంధ్రజ్యోతి, రంగారెడ్డి అర్బన్): తెలంగాణ సామాజిక, ప్రజా సంఘాల ఐక్య వేదిక (టీ-మాస్) ఫోరం జిల్లా ఆవిర్భావ సభ ఈనెల 9న ఇబ్రహీంపట్నంలోని శాస్త్రగార్డెన్‌లో జరుగుతుంది. ఈ సభకు ముఖ్య వక్తలుగా గద్దర్, కంచె అయిలయ్య, తమ్మినేనివీరభద్రం, డాక్టర్ జేబిరాజు, విమలక్క, ప్రొఫెసర్లు విశ్వేశ్వరరావు, తిరుమలి, జాన్‌వెస్లీ, సామాజిక సంఘాలు, ప్రజా సంఘాల నాయకులు పాల్గొంటున్నారు. ఎల్బీనగర్ చౌరస్తాలో అంబేద్కర్, పూలె, తెలంగాణ సాయుధ పోరాట యోదురాలు వీరనారి చాకలి అయిలమ్మ, శ్రీకాంత్‌చారి, బాబు జగ్జీవన్ విగ్రహాలకు పూల మాలు వేసి నివాళులు అర్పించనున్నారు. ఉదయం 11-30 గంటలకు అంబేద్కర్ చౌరస్తా నుంచి శాస్త్రగార్డెన్ వరకు ర్యాలీ నిర్వహిస్తున్నారు. మధ్యాహ్నం 12 గంటలకు సభ ప్రారంభం కానుందని టీ మాస్ ఫోరం నాయకులు డి. జగదీష్, భూపాల్ తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు.

'వేదిస్తున్న ఆంద్రా ఉద్యోగులను పంపిస్తాం'

అందుకనుగుణంగా పోరాట కార్యాచరణ



మాట్లాడుత్ను ఎస్సీ, ఎస్టీ విద్యుత్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమేశ్

ఆమనగల్లు: విద్యుత్ సంస్థల్లో పనిచేస్తున్న ఆంద్రా ఉద్యోగులు తెలంగాణ రాష్ట్ర ఉద్యోగులపై పెత్తనం చెలాయించడమే కాకుండా వేదింపులకు గురిచేస్తున్నారని ఎస్సీ, ఎస్టీ విద్యుత్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమేశ్ మేడి ఆరోపించారు. ఆంద్రా ఉద్యోగులను స్వరాష్ట్రానికి పంపిచుడే లక్ష్యంగా తెలంగాణ ఎస్సీ, ఎస్టీ విద్యుత్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో చేపట్టే పోరాట కార్యాచరణ ప్రణాళిక త్వరలో ప్రకటిస్తామని ఆయన పేర్కొన్నారు. కాంట్రాక్ట్ ఉద్యోగులను ప్రభుత్వం ఇటీవల క్రమబద్ధీకరించిన నేపథ్యంలో చోటు చేసుకున్న పరిణామాలను అదిగమించేందుకు చేపట్టే కార్యాచరణపై ఆమనగల్లు పట్టణంలోని మండల పరిషత్ పాత సమావేశ మందిరంలో మంగళవారం ఆమనగల్లు సబ్ డివిజన్ విద్యుత్ ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఆమనగల్లు డివిజన్ అధ్యక్షుడు జైపాల్ నాయక్ అధ్యక్షతన జరిగిన సమావేశానికి రమేశ్ మేడి , మహబూబ్‌నగర్ జిల్లా అధ్యక్షుడు సోమ్లనాయక్, జిల్లా వర్కింగ్ ప్రసిడెంట్ హుస్సేన్‌లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రమేశ్‌మేడి మాట్లాడుతూ సమైక్యరాష్ట్రంలో నీళ్లు, నిధులు, నియమాకాలలో జరిగిన అన్యాయంపై పోరాడి స్వరాష్ట్రం సాధించుకున్నామన్నారు. కానీ ఆంధ్రా ఉద్యోగులు కోర్టులకెళ్లి తెలంగాణ ఉద్యోగులకు వచ్చిన పదోన్నతులను అడ్డుకుంటూ తీవ్ర అన్యాయం చేస్తున్నారని ఆయన ధ్వజమెత్తారు. తెలంగాణ విద్యుత్ ఉద్యోగులకు జరిగే అన్యాయాలపై త్వరలోనే పోరాటా కార్యాచరణ చేపడుతామని చెప్పారు. వనపర్తి ఎస్ఈ గా పదోన్నతి పొందిన లీలావతిని కొందరు ఆంద్రా లాబియింగ్ ఉద్యోగులు వేదింపులకు గురి చేసి చివరకు ఆమె ప్రమోషన్‌ను అడ్డుకొని తిరిగి మళ్లీ డీఈగా పోస్టింగ్ చేయించారని రమేశ్‌మేడి ఆరోపించారు. లీలావతికి జరిగిన అన్యాయంపై న్యాయపోరాటం కొనసాగిస్తామని ఉద్ఘాటించారు. బాబాసాహేబ్ ఆలోచనలతో ఏర్పడ్డ తెలంగాణలో ఆంద్రాపెత్తనాన్ని సహించే ప్రసక్తే లేదని రమేశ్ మేడి పేర్కొన్నారు. విద్యుత్ సరఫరా విషయంలో ప్రభుత్వం తీసుకునే ప్రతి నిర్ణయానికి తాము సంపూర్ణసహకారమందిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు సోమ్ల , బీచుపల్లి, హుస్సేన్, జైపాల్, శంకర్, మధుసూధన్ తదితరులు పాల్గొన్నారు.

'ఉపాధ్యాయుల సమస్యలపై పోరాటం'

కడ్తాల్: ఉపాధ్యాయుల సమస్యలపై ఎస్టీయు టిఎస్ నిరంతరం పోరాటాలు సాగిస్తుందని ఎస్టీయు టీఎస్ రాష్ట్ర సంయుక్త అధ్యక్షుడు కసిరెడ్డి పురుషోత్తంరెడ్డి అన్నారు. ఎస్టీయూటీఎస్ రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం ఉద్యమోత్సవంకు సంబంధించి రూపొందించిన కరపత్రాలు, వాల్‌పోస్టర్లను మంగళవారం కడ్తాలలోని బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో ఎమ్ఈవో రామేశ్వర్‌రెడ్డితో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యారంగ బలోపేతం, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ఎస్టీయూటీఎస్ ఉద్యమ కార్యాచరణ రూపొందిస్తుందని చెప్పారు. సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పింఛన్ విదానాన్ని అమలు చేయాలని ఆయన డిమాండ్‌చేశారు. ఎస్టీయూటీఎస్ 70 వసంతాలు ఉద్యమోత్సవ సభ 14న హయత్‌నగర్‌లోని స్వామిశంకర్ పంక్షన్ హాల్‌లో నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్టీయూ మండల అధ్యక్షుడు బాల్‌నర్సింహ్మలు, ప్రధాన కార్యదర్శి శ్రీనివాసాచారి, ఆమనగల్లు మండల అధ్యక్షుడు అబ్దుల్ రజాక్ పాల్గొన్నారు.

● ప్రజారోగ్యాన్ని పాడు చేసే కంపెనీలు వద్దు
● ఎమ్మెల్యేలు ప్రజల బాగోగులు చూడాలి
● కాంగ్రెస్ సమన్వయ కమిటీ సభ్యుడు శశిధర్‌రెడ్డి

ఫార్మాకంపెనీ ఏర్పాటు చేయనీయం



చర్చాగోష్టిలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వంశీచంద్ రెడ్డి

యాచారం: ముచ్చర్లలో ఫార్మాకంపెనీని ఎట్టి పరిస్థితుల్లో ఏర్పాటు చేయనివ్వబోమని, ప్రపంచ దేశాలు తిరస్కరించబడ్డ కంపెనీలను ముచ్చర్లలో ఏర్పాటు చేయడం కోసం ముఖ్యమంత్రి పూనుకోవడం దారుణమని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సమన్వ కమిటీ సభ్యుడు మర్రి శశిధర్‌రెడ్డి తేల్చి చెప్పారు. మంగళవారం రంగారెడ్డి జిల్లా యాచారం మండల కేంద్రంలో 'ముచ్చర్ల ఫార్మాకంపెనీ నిర్వాసితులు, కాలుష్యం' అనే అంశంపై మాజీ ఎమ్మెల్యే ఎం.కోదండరెడ్డి అధ్యక్షతన చర్చాగోష్టి జరిగింది. ఈ సందర్భంగా శశిధర్‌రెడ్డి మాట్లాడుతూ పేదల భూములను తీసుకుంటే చూస్తూ ఊరుకునేది లేదన్నారు. పచ్చని పొలాల్లో బలవంతంగా కంపెనీ ఏర్పాటు చేయడం తగదన్నారు. కోర్టులు మెట్టికాయలేసినా కంపెనీ కోసం 2013 చట్టాన్ని కాదని భూములు తీసుకోవడం చట్టవిరుద్ధమని చెప్పారు. వందేళ్లుగా సాగు చేసుకుంటున్న దేవాలయాల భూములను 400 మంది రైతుల నుంచి లాక్కోవడం సరైంది కాదన్నారు. కాస్తులో ఉన్న రైతుల పేర్లను తొలగించి దేవాలయాల పేరుమీద రెవెన్యూ అధికారులు ఎందుకు రాసారని అధికారుల తీరుపై విరుచుకుపడ్డారు. రెండ్రోజుల్లో జిల్లా కలెక్టర్, రాష్ట్ర రెవెన్యూ శాఖ ఉన్నతాధికారులతో సంప్రదించి రైతులను ఆదుకుంటామన్నారు. ఫార్మాకంపెనీ కారణంగా కడ్తాల, ఆమనగల్లు, యాచారం, కందుకూరు మండలాల్లో వందలాది పేద రైతులు బజారున పడతారని ఆవేదన చెందారు. ప్రజారోగ్యాన్ని పాడు చేసే కంపెనీలను ఇక్కడే ఎందుకు ఏర్పాటు చేస్తున్నారో పాలకులు జవాబు చెప్పాలని ఆయన రాష్ట్ర ముఖ్యమంత్రిని నిలదీశారు, యూపీఏ ప్రభుత్వం ఉన్నప్పుడు రైతులకు, రైతు కూలీలకు అండగా ఉందని గుర్తుచేశారు. మల్లన్నసాగర్, కాళేశ్వరం భూనిర్వాసితులకు తాము అండగా ఉండి పోరాటం చేస్తామని ఆయన తేల్చి చెప్పారు. అంతకు ముందు కల్వకుర్తి ఎమ్మెల్యే వంశీచంద్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల సమస్యలను తీర్చడం కోసం పాటుపడాల్సిన ఎమ్మెల్యే ఇందుకు భిన్నంగా నడుచుకోవడం నిజంగా దారుణమని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మంచి రెడ్డి కిషన్‌రెడ్డి తీరుపై ధ్వజమెత్తారు. ముచ్చర్ల ఫార్మాకంపెనీ కోసం రైతులు ఉత్సాహంగా భూములు ఇస్తున్నారని మహేశ్వరం, ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యేలు చెప్పి రైతులకు తీవ్ర అన్యాయం చేస్తున్నారని దుయ్యబట్టారు. శాసనసభలో భూసేకరణపై తాను మాట్లాడిన రికార్డులను చూస్తే వాస్తవాలు తెలుస్తాయని ఆయన చెప్పారు. ఫార్మాకంపెనీ విషయంలో శాసనసభ రికార్డులు చూడడం కోసం ఇబ్రహీంపట్నం, మహేశ్వరం ఎమ్మెల్యేలు సిద్దమా అని ప్రశ్నించారు. ముచ్చర్లలో ఫార్మాంకంపెనీని ఏర్పాటు చేస్తే తాను అవసరమైతే రాష్ట్ర ప్రభుత్వంపై న్యాయపోరాటం చేయడం ఖాయమని అన్నారు. ప్రముఖ పర్యావరణ వేత్తలు డాక్టర్ పురుషోత్తమ్ రెడ్డి, డాక్టర్ ఇంద్రసేనా రెడ్డిలు మాట్లాడుతూ దేశంలో మూడింట ఒకవంతు ఫార్మాకంపెనీలుండగా తెలంగాణలోనే 412 కంపెనీలున్నాయన్నారు. కాలుష్యనివారణకు ఏం చర్యలు తీసుకుంటున్నారో పాలకులు చెప్పకపోవడం దారుణమన్నారు. సమగ్ర నష్టపరిహార ప్యాకేజీని ప్రకటించాలన్నారు. చర్చాగోష్టిలో రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు క్యామమల్లేష్, ప్రముఖ పర్యావరణ వేత్తలు డాక్టర్ ఇంద్రసేనా రెడ్డి,డాక్టర్ సాయిభాస్కర్, ఈశ్వర్ రెడ్డి, లక్ష్మా రెడ్డి, రంగా రెడ్డి జిల్లా జెడ్పీఫ్లోర్‌లీడర్ ఏనుగుజంగారెడ్డి కాంగ్రెస్ నాయకులు పండాల శంకర్ గౌడ్, యాచారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దెందిరాంరెడ్డి, యాచారం, కందుకూరు మండలాల కిసాన్‌సెల్ చైర్మెన్లు మల్లేష్, వెంకటరాంరెడ్డి, సర్పంచులు మల్లేష్, పాశ్చ్యబాష తదితరులు పాల్గొన్నారు.

స్వాతంత్ర్య దినోత్సవ

వేడుకలను ఘనంగా నిర్వహించాలి

(ఆంధ్రజ్యోతి, రంగారెడ్డి అర్బన్): స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎస్పీ సింగ్ అన్నారు. మంగళవారం సచివాలయం నుంచి ఆయన వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడారు. స్వాతంత్ర్య వేడకలను ఘనంగా నిర్వహించుకోవాలని తెలిపారు. రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో పాటు జిల్లాలు సాధించిన అభివృద్ధిపై ప్రసంగాలు రూపొందించాలని సూచించారు. బతుకమ్మ పండగ సందర్భంగా 90 లక్షల చీరలు పంపిణీ చేస్తున్నందునా గ్రామాల వారికి కార్యచరణ తయారు చేసుకోవాలని సూచించారు. అర్హులైన మహిళలకు సెప్టెంబర్ 20 నుంచి చీరల పంపిణీ చేయాలని ఆదేశించారు. బతుకమ్మ చీరలను భద్రపర్చేందుకు అవసరమైన గిడ్డంగులను గుర్తించాలని సూచించారు. రెవెన్యూ భూమి రికార్డుల ప్రక్షాళన గురించి మాట్లాడారు. క్షేత్రస్థాయి పరిస్థితులకు అనుగుణంగా వాస్తవ పరిస్థితుల ఆధారంగా రికార్డులను తయారు చేయాలని చెప్పారు. హరితహారలో లక్ష్యాల మేరకు మొక్కలు నాటాలని సూచించారు. జిల్లా కలెక్టర్ ఎం. రఘునందన్‌రావు మాట్లాడుతూ, అన్ని శాఖల సమన్వయంతో 45,58,325 మొక్కలు నాటడం జరిగిందని, 56 శాతం జియో ట్యాగింగ్ చేయడం జరిగిందని చెప్పారు. గత 10 రోజుల నుంచి వర్షాలు లేనందునా మొక్కలు నాటడం తగ్గిందని తెలిపారు. వర్షాలు కురిస్తే మొక్కలు నాటుటకు సిద్దంగా ఉన్నట్లు చెప్పారు. బతుకమ్మ చీరలకు 403202 మంది మహిళలను గుర్తించినట్లు చెప్పారు. చీరలను నిల్వ చేసేందుకు మొయినాబాద్, కొత్తూరు గ్రామ పంచాయతీల్లో మార్కెటింగ్ గిడ్డంగులను గుర్తించటం జరిగిందని చెప్పారు. జిల్లాలో రెవెన్యూ రికార్డుల ప్రక్షాళనకు అవలంభిస్తున్న విధానాన్ని వివరించారు. మిషన్ భగీరథకు సంబంధించిన పనుల పురోగతిపై సంబంధిత అధికారులతో సమీక్షించి నిర్ణీత గడువులోగా పనులు పూర్తి చేయించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా అటవీ శాఖ అధికారి వినోద్, సీపీవో శర్మ, ఆర్‌డబ్ల్యుఎస్ అధికారి వెంకటరమణ పాల్గొన్నారు.



వీడియో కాన్ఫరెన్స్‌లో ఎస్పీ సింగ్



మాట్లాడుతున్న కలెక్టర్ రఘునందన్‌రావు

నిరుపేదలకు బతుకమ్మ 'చీరలు'

● 4.03 లక్షలు పంపిణీ లక్ష్యం
● 18 ఏళ్లు పైబడిన మహిళలు అర్హులు

ఆంధ్రజ్యోతి, రంగారెడ్డి అర్బన్): ఇప్పటి వరకు ముస్లీంలకు ఇప్తార్ విందులు, కొత్త బట్టలు పంపిణీ చేసిన తెలంగాణ సర్కార్ ఈ సారి దసరా పండగకు నిరుపేద మహిళలకు చీరలను కానుకగా ఇవ్వనుంది. విజయ దశమి అతి పెద్ద పండగ కావటంతో బతుక్మ పండగకు చీరలను అందించేందుకు సన్నద్ధమవుతుంది. 18 ఏళ్లు నిండిన పేద మహిళలకు చీరలను పంపిణీ చేయాలని నిర్ణయించింది. చేనేత వస్త్రాలను పంపిణీ చేయడం వల్ల అటు నేత కార్మికులను ఆదుకోవడంతో పాటు మహిళలకు పండగ కానుక చీరలను అందించే ఉద్దేశ్యంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. జిల్లాలో మొత్తం 5.18 లక్షల ఆహార భద్రత కార్డులు ఉన్నాయి. అందులో గ్రామీణ ప్రాంతంలో 4.20 లక్షలు కార్డులుండగా పట్టణ ప్రాంతంలో 1.85 లక్షల కార్డులు ఉన్నాయి. ఈ పథకాన్ని గ్రామీణ ప్రాంతానికి వర్తించే విధంగా పౌర సరఫరాల అధికారులు ప్రణాళికను రూపొందిస్తున్నారు. వచ్చేనెలలో విజయదశమి ఉన్నందునా ఆలోపల చీరలను సిద్ధం చేసుకునేందుకు చర్యలు తీసుకుంటున్నారు. బతుకమ్మ పండగ వరకు చీరల పంపిణీ ఏర్పాట్ల కోసం చర్యలు తీసుకుంటున్నారు. ఇప్పటికే పౌరసరఫరాల శాఖ అధికారులు 18 ఏళ్లు నిండిన 403202 మహిళలను గుర్తించింది. వారందరికి రంగు రంగుల వివిధ రకాల చేనేత చీరలను అందించేందుకు ముందుకు సాగుతుంది. చీరలను నిల్వ చేసేందుకు కొత్తూరు, మొయినాబాద్ గ్రామ పంచాయతీలను గుర్తించారు. మార్కెటింగ్ గిడ్డంగుల్లో చీరల లోడింగ్, అన్‌లోడింగ్ చేసేటప్పుడు, లైటింగ్, చీరల నిల్వకు కావాల్సిన వసతులపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. చీరల ప్యాకింగ్, పంపిణీ వంటి విషయాలపై చేనేత అధికారులతో జిల్లా కలెక్టర్ ఎం. రఘునందన్‌రావు ఎప్పటికప్పుడు అడిగి తెలుసుకుంటున్నారు. జిల్లాలో బతుకమ్మ పండగకు చీరల పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు తగు చర్యలు తీసుకుంటున్నారు. తెల్ల రేషన్ కార్డు ఉన్న లబ్ధిదారులకు బతుకమ్మ చీరలను పంపిణీ చేసే విషయంపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. చీరల పంపిణీపై చర్చించారు. గుర్తించిన మార్కెటింగ్ గిడ్డంగులను తనిఖీ చేసి ఈ నెల 11 లోపు నివేదిక అందజేయాలని ఆయన ఆదేశించారు.



పంపిణీకి సిద్ధంగా ఉన్న చీరలు



మండల విశ్వ బ్రహ్మణ కన్వీనర్‌గా నాగారం గ్రామానికి చెందిన ఉప్పలోజ్ రాఘవేందర్‌చారి ఎన్నికయ్యారు. మంగళవారం మండల పరిధిలోని నాగారంలో మండల విశ్వ బ్రహ్మణ నూతన కార్యవర్గంను ఎన్నుకున్నారు. కో- కన్వీనర్‌గా ఘట్టోజ్ ఆనంతాచారి ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా రాఘవేందర్ మాట్లాడుతూ సంఘ సభ్యులకు ప్రభుత్వ ఫలాలు అందెలా కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో శ్రీనివాస్‌చారి, చంద్రమౌలి చారి, లతో పాటు పలువురు పాల్గొన్నారు. -కీసర

నీటిలోనే లోతట్టు ప్రాంతాలు

- చెరువును తలపిస్తున్న జాతీయ రహదారి
- కల్వర్టు పైపులలో చెత్త, మట్టి చేరడంతో రోడ్లపైకి వస్తోన్న నీరు
- పట్టించుకోని అధికారులు
- ఇబ్బందులు పడుతున్న వాహనదారులు

ఘట్‌కేసర్ రూరల్: చిన్నపాటి వర్షాలకే జాతీయ రహదారిపై వరుద నీరు నిలిచి చెరువులను తలపిస్తున్నాయి. రహదారి నిర్మాణంలో నిర్మించిన కల్వర్టులు చెత్తచెదారంతో నిండిపోవడంతో వరద నీరు రోడ్లపైకి చేరుతున్నాయి. రహాదారికి ఎగువ భాగంలో నిర్మాణాలు చేపట్టడంతో వరుద నీరు వెళ్లడానికి వీలు లేకుండా పోయింది. మండలంలోని హైదరాబాదు-వరంగల్ జాతీయ రహదారిపై నిర్మించిన కల్వర్టులలో మట్టి, చెత్తచెదారం నిండటంతో వరద నీరంతా రహదారిపైనే నిలుస్తోంది. నారపల్లి చౌరస్తా, జోడిమెట్ల చౌరస్తా, ఎన్టీపీసీ చౌరస్తా సమీపాలలో కల్వర్టులు పూర్తిగా పాడవడంతో వంపు ప్రాంతాలలో వరుద నీరు బయటకు వెళ్లకుండా రహదారిపైనే నిలుస్తుంది. దీంతో వాహనాదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గంటల తరబడి ట్రాఫిక్ స్తంభించిపోతుంది. ఒకవైపు వర్షం మరోవైపు ట్రాఫిక్ అంతరాయంతో నరకయాతన పడుతున్నామని ప్రయాణికులు వాపోతున్నారు. రహదారికి ఇరువైపుల చెత్తచెదారం వేయడంతో వర్షం కురిసినప్పుడు చెత్తంతా రహాదారిపై చేరుతుంది. దీంతో రోగాల బారిన పడే ప్రమాదం ఉందని ప్రయాణికులు ఆవేధన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు రోడ్డు ఏగువ భాగాన్ని పరిశీలించి, కల్వర్టులను ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేపడితే వరద నీరు రహదారిపై నిలవదని ప్రయాణికులు సూచిస్తున్నారు. ఇప్పటికైన అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని ప్రయాణికులు కోరుతున్నారు.



వరంగల్- హైదరాబాదు
జాతీయ రహదారిపై నిలిచిన వర్షపు నీరు

చెత్త, మట్టితో నిండిన కల్వర్టు పైపులు



జాతీయ రహదారి నిర్మాణ సమయంలో నిర్మించిన కల్వర్టు పైపులు చెత్తచెదారంతో నిండిపోవడం వల్లే వరద నీరు పోవడం లేదు. దీంతో ఆ నీరంతా వొంపు ప్రాంతాలకు వచ్చి రహదారిపై నిలుస్తుంది. చెత్త మొత్తం వర్షం వచ్చినపుడు వరద నీటిలో కలిసి రోడ్డుపైకి చేరుతుంది. దంతో దుర్వాసన వెదజల్లుతోంది. రోగాలు వచ్చే ప్రమాదం ఉంది.

-రమేష్, ఎంపీటీసీ సభ్యుడు కచవానిసింగారం

రహదారి పరిసరాలను పర్యవేక్షించాలి



వర్షం వచ్చినప్పుడే కాకుండా మాములు సమయాలలో అధికారులు జాతీయ రహదారి పరిసరాలను పర్యవేక్షించాలి. ఏగువ ప్రాంతం నుంచి వరద నీరు ఏలా వెళుతుంది, రోడ్డు పైకి రాకుండా ఏలా చేయాలనే విషయాలపై అధికారులు దృష్టి సారించాలి. రాత్రి వేళల్లో రహదారిపై వరద నీరు నిలవడం వల్ల ప్రమాదాలు జరిగే ప్రమాదం ఉంది.

-మెటుపల్లి పాండు, మాజీ ఉపసర్పంచ్ నారపల్లి

'జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవాన్ని విజయవంతం చేయాలి'



శ్రీభవిత కళాశాలలో విద్యార్థులకు వివరిస్తున్న రవికుమార్

ఘట్‌కేసర్: రేపు జరిగే నులి పురుగుల నివారణ దినోత్సవంతో పాటు 17న ప్రారంభమయ్యే మిజిల్స్, రుబెల్లా టీకా కార్యక్రమాలను విజయవంతం చేయాలని ఆరోగ్య భోదకుడు విపూరి రవికుమార్ కోరారు. మంగళవారం మండల కేంద్రంలోని శ్రీ భవిత జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ నులి పురుగుల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకోని 1 నుంచి 19 సంవత్సరాలు గల బాలబాలీకలందరికి అల్బేండజోల్ పంపిణీ చేస్తామన్నారు. శరీరంలోని నులిపురుగులను నివారించడం ద్వారా పిల్లలో శారీరక, మానసీక ఏదుగుదల ఉంటుందని తెలిపారు. అలాగే 17 తేది నుంచే ప్రారంభమయ్యే మిజిల్లా, రుబెల్లా టీకా కార్యక్రమంలో 9 నెలల నుంచి 15 సంవత్సరాల పిల్లలందరికి ఈ టీకాలు తప్పకుండా వేయించాలని కోరారు. మిజిల్స్ వ్యాధితో ప్రతి సంవత్సరం దాదాపు 50 వేల మంది పిల్లలు చనిపోతున్నారని తెలిపారు. ఇదీవరకు ఈ టీకా వేయించుకున్న, వేయించుకోకపోయిన తప్పని సరిగా ఇప్పుడు వేయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు గణేష్ పాండే, కళాశాల ప్రిన్సిపల్ రాజశేఖర్, అధ్యాపకులు పాల్గొన్నారు.

'అధిక నిధులు కేటాయిస్తాం'

కీసర: గ్రామాభివృద్ధికి అధిక నిధులు కేటాయిస్తామని యాద్గార్‌పల్లి సర్పంచ్ ఎండీ ఖలీల్ అన్నారు. మంగళవారం యాద్గార్‌పల్లి గ్రామంలో గ్రామపంచాయతీ నిధులతో అంతర్గత మురుగుకాలువ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయతీ నిధుల కొరతతో గ్రామంలో అభివృద్ధి పనులను దశలావారిగా చేపడుతున్నామని ఆయన తెలియజేశారు. అదే విధంగా గ్రామస్థులు సకాలంలో పన్నులు చెల్లించి గ్రామాభివృద్ధికి సహకరించాలని ఈ సందర్భంగా గ్రామస్థులను కోరారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ హరిబాబు, ఎంపీటీసీ కొమ్ము మల్లేష్,నాయకులు జూపల్లి వెంకటేష్, లక్ష్మీనారాయణ, కొమ్ము సుదర్శన్ లతో పాటు పలువురు పాల్గొన్నారు.

'సర్కార్ బడుల బలోపేతానికి కృషి'



విద్యార్థులకు దుస్తులు పంపిణీ చేస్తున్న

కీసర: ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రభుత్వం కృషి చేస్తుందని చీర్యాల్ సర్పంచ్ పి. లావణ్య శ్రీనివాస్ అన్నారు. మంగళవారం ఆ గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఆమె ఉచితంగా పుస్తకాలు, దుస్తులు, బ్యాగ్‌లు, వాటర్ క్యాన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లావణ్య మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతుల కల్పనకు అధిక నిధులు కేటాయిస్తున్నామని, అదే విధంగా దాతల సహకరంతో పాఠశాలలో మరుగుదొడ్ల నిర్మాణానికి కృషి చేస్తామని ఆమె తెలిపారు.

'పంట రుణాల వడ్డీని 7శాతానికి తగ్గించాలి'

ఘట్‌కేసర్: రైతులకు ఇచ్చే పంట రుణాల వడ్డీని 11 శాతం నుంచి 7శాతానికి తగ్గించాలని రైతు సేవా సహాకార సంఘం సమావేశంలో ఏకగ్రీవంగా తీర్మానించారు. మంగళవారం ఘట్‌కేసర్‌లో సహాకార సంఘం చైర్మన్ గొంగ్గళ్ల స్వామి అధ్యక్షతన జరిగిన సమావేశంలో పలు అంశాలపై చర్చించి తీర్మానాలు చేశారు. ముఖ్యంగా ఇప్పటి వరకు రైతులకు 11 శాతం వడ్డీకి పంట రుణాలు ఇస్తుండగా ప్రస్తుతం బ్యాంకు లాభాల భాటల ఉన్నందున వడ్డీభారాన్ని 7 శాతానికి తగ్గించాలని తీర్మానం చేశారు. సభ్యత్వం మరోసారి పరిశీలించడంతో పాటు బ్యాంకు తాకట్టులో ఉన్న భూముల రికార్డులను పరిశీలించాలని తీర్మానించారు. బ్యాంకులో రుణాలు పొంది చెల్లించకుండా ఆర్ఆర్ యాక్టు ద్వారా చర్యలు తీసుకొని బకాయిలు వసూలు చేయాలని తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాక్షుడు వై. శ్రీనివాస్‌రెడ్డి, కొంతం అంజిరెడ్డి, అకిటి నర్సింహారెడ్డి, మహేంద ర్, పన్నాల ప్రభాకర్‌రెడ్డి, పన్నాల విజయ లక్ష్మీ, బోయపల్లి సత్తిరెడ్డి, వంగూరి లక్ష్మమ్మ, నానావత్ రాజు, ఎండి వెంకటనారాయణ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో పాల్గొన్న నాయకులు

'ఉద్యమోత్సవ సభను విజయవంతం చేయాలి'

ఘట్‌కేసర్: ఈ నెల 13న నగరంలోని గుడ్‌ల్యాండ్స్ హోటల్లో జరిగే రాష్ట్ర ఎస్టీయూ 70 సంవత్సరాల ఉద్యమోత్సవ సభను విజయవంతం చేయాలని ఘట్‌కేసర్ ఎంఈవో నర్సింహరెడ్డి కోరారు. మంగళవారం ఘట్‌కేసర్‌లోని మండల విద్యాధికారి కార్యాలయంలో ఉద్యమోత్సవ సభకు సంబంధించిన కరపత్రం విడుదల కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ ఎస్టీయూ ఉపాధ్యాయ సంఘం 70 వసంతాల సభను జరుపుకోవడం అభినందనీయమన్నారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో అనేక సంవత్సరాలు అనేక పోరాటాలు చేసినట్లు గుర్తు చేశారు. విద్యారంగ సమస్యలపై ఎన్నో ఉద్యమాలు చేపట్టి పరిష్కరించిన ఘనత ఎస్టీయూకే దక్కిందన్నారు. ఈ నెల 13న నగరంలోని హబ్సిగూడ గుడ్‌ల్యాండ్స్ హోటల్లో జరిగే ఉత్సవాలకు ఉపాధ్యాయులంతా హజరుకావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం ఘట్‌కేసర్, మేడిపల్లి మండలాల నాయకులు అర్. నాగార్జున్, అర్. శ్రీరాములు, మల్లేష్, సతీష్‌కుమార్, దనుంజయ్, రాజురెడ్డి, గోపాల కృష్ణ, మాజీద్ అలీ తదితరులు పాల్గొన్నారు.



ఎస్టీయూ కరపత్రాలను విడుదల చేస్తున్న ఎంఈవో

'ప్రభుత్వ పథకాలను సద్వినియోగించుకోవాలి'

కీసర: ప్రభుత్వ పథకాలను సద్వినియోగించుకొని గొర్రె కాపరులు ఆర్థికంగా ఎదగాలని రాంపల్లి సర్పంచ్ మునుగంటి జ్యోతి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న గొర్రెల పంపిణీ పథకంలో భాగంగా మంగళవారం గ్రామంలోని పలువురికి గొర్రెలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గొర్రెలకు, మేకలకు మేత కొరత రాకుండా కాపరులు తగిన చర్యలు తీసుకోవాలని, పాకలో ఉన్న గొర్రెలను, మేకలను గుర్తు తెలియని దుండగులు ఎత్తుకెళ్లకుండా తగు జాగ్రత్తలు పాటించాలని ఆయన ఈ సందర్భంగా సూచించారు. హరితహారంలో భాగంగా సుబాబుల్ మొక్కలను నాటి రానున్న రోజుల్లో గొర్రెలకు, మేకలకు మేత కొరత రాకుండా చూడాలని ఆమె ఈ సందర్భంగా కోరారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ మహిపాల్‌రెడ్డి, ఎంపీటీసీలు సత్తిరెడ్డి, బలరాం, లతో పాటు కురుమ, గొల్ల సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

డివిజన్ సమగ్రాభివృద్ధికి కృషి

కార్పొరేటర్ గొల్లూరి అంజయ్య

కాప్రా: హెచ్‌బీకాలనీ డివిజన్ సమగ్రాభివృద్ధికి కృషి చేస్తున్నామని కార్పొరేటర్ గొల్లూరి అంజయ్య స్పష్టం చేశారు. డివిజన్‌లోని వివిధ కాలనీలలో మంగళవారం ఆయన పర్యటించి పలు అభివృద్ధి పనులను తనిఖీలు చేశారు. మంగాపురం కాలనీలో రూ. 5.50 లక్షలతో చేపట్టిన భూగర్భడ్రైనేజీ నిర్మాణపనులను, కృష్ణానగర్ కాలనీ రోడ్డు నెం 5లో రూ.30 లక్షలతో చేపట్టిన సీసీరోడ్డు రిస్టోరేషన్ పనులను ఆయన పరిశీలించారు.



మూడుచింతలపల్లి గ్రామసభలో మాట్లాడుతున్న సీఎం కేసీఆర్





హరితహారం మొక్కలను తీసుకెళ్తున్న గ్రామస్థుడు

జోరుగా.. హుషారుగా

మేడ్చల్ జిల్లాలో సీఎం పర్యటన విజయవంతమైంది. శామీర్‌పేట మండలం మూడుచింతలపల్లి గ్రామసభలో సీఎం కేసీఆర్ పాల్గొన్నారు. మండల పరిధిలోని వివిధ గ్రామాల సమగ్రాభివృద్ధికి త్వరలో రూ.120 కోట్లు మంజూరు చేయనున్నట్లు సీఎం కేసీఆర్ ప్రకటించారు. సభ ఆద్యతం వరాలజల్లుతో జోరుగా.. హుషారుగా సాగింది. గ్రామాల్లో విద్యార్థులు, రైతులు కథానాయకులుగా తయారుకావాలని సీఎం ఆకాంక్షించారు. రాష్ట్రంలో కరెంటు పీడ పోయిందని, రానున్న రోజుల్లో 24 గంటల విద్యుత్ సరఫరా చేస్తామన్నారు. భూముల మ్యుటేషన్ అధికారం తహసీల్దార్లకే అప్పగించి. నకిలీ పట్టాదారు పాసుపుస్తకాలను సృష్టించడానికి వీలు లేకుండా కొత్త పద్ధతిలో పాసుపుస్తకాలను పంపిణీ చేస్తామన్నారు.



తెలంగాణ పోరాట యోధుడు వీరారెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న సీఎం కేసీఆర్





సీఎం కాన్వాయి, సభా ప్రాంగణానికి వస్తున్న సీఎం కేసీఆర్





గ్రామసభలో ఫిర్యాదులు నమోదు చేస్తున్న అధికారులు, పాల్గొన్న పాఠశాల విద్యార్థులు





పోతారం సర్పంచ్ భాగ్యలక్ష్మీతో మాట్లాడుతున్న సీఎం, కేశవరంలో పంచాయతీ భవన నిర్మాణానికి శంఖుస్థాపన చేస్తున్న సీఎం కేసీఆర్





సీఎంకు రాఖీ కడుతున్న మహిళామణులు, పూర్ణకుంభంతో స్వాగతం పలుకుతున్న పండితులు





బతుకమ్మ ఆడుతున్న మహిళలు



కలెక్టర్ ఎం.వి. రెడ్డితో ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి, సీఎంవో సెక్రటరీ స్మితా సబర్వాల్





సీఎం కేసీఆర్‌కు రాఖీ కడుతున్న సర్పంచ్ పద్మాలక్ష్మారెడ్డి, కలెక్టర్ ఎం.వి రెడ్డితో సీఎం మాటమంతి



సీఎంకు అభివాదం చేస్తున్న నారాయణ్‌పూర్, పోతారం, అనంతారం గ్రామాల ప్రజలు

వర్ణమాల అక్షరాల దిశలు తెలిస్తే జవాబు సులువే..!

అనాలజీ (పోలిక పరీక్ష)

మోడల్ - 1

1. **ఖురాన్: మహ్మదీయులు:: జెండ్ అవస్తా: -----**
ఎ) జొరాస్ట్రియన్ బి) షింటో సి) అజీవక డి) పారశీక
సమాధానం: ఎ
వివరణ: మహ్మదీయుల పవిత్ర గ్రంథం ఖురాన్. అలాగే జొరాస్ట్రియన్ల పవిత్ర గ్రంథం జెండ్ అవస్తా

2. **నవంబరు 14 : బాలల దినోత్సవం :: జూన్ 5 : ------**
ఎ) యువజన దినోత్సవం
బి) పర్యావరణ దినోత్సవం
సి) ఆహార దినోత్సవం డి) ఏదీకాదు
సమాధానం: బి
వివరణ: నవంబరు 14 బాలల దినోత్సవం. అలాగే జూన్ 5 పర్యావరణ దినోత్సవం

3. **శాకాహారి: ఆవు :: మాంసాహారి: ---------**
ఎ) జింక బి) మేక సి) గొర్రె డి) సింహం
సమాధానం: డి
వివరణ: ఆవు శాకాహారి. అలాగే ఇచ్చిన ఐచ్ఛికాల్లో సింహం మాంసాహారి

4. **రక్తం: ఎరుపు :: బొగ్గు : -----------**
ఎ) పసుపు బి) ఆకుపచ్చ సి) నలుపు డి) గులాబి
సమాధానం: సి
వివరణ: రక్తం ఎరుపు రంగులో ఉంటుంది. బొగ్గు నలుపు రంగులో ఉంటుంది

5. **ఉదయం: సాయంత్రం :: రాత్రి : -----**
ఎ) పగలు బి) సాయంత్రం
సి) మధ్యాహ్నం డి) ఏదీకాదు
సమాధానం: ఎ
వివరణ: ఉదయానికి వ్యతిరేకం సాయంత్రం, అలాగే రాత్రికి వ్యతిరేకం పగలు

6. **గడియారం: సమయం :: థర్మామీటర్ : -------**
ఎ) ఉష్ణం బి) ఉష్ణోగ్రత సి) శక్తి డి) ఏదీకాదు
సమాధానం: బి
వివరణ: సమయాన్ని తెలిపేది గడియారం, ఉష్ణోగ్రతను తెలిపేది థర్మామీటర్

7. **సిక్కిం: గాంగ్‌టక్ :: మణిపూర్ : ------**
ఎ) డిస్పూర్ బి) షిల్లాంగ్ సి) ఇంఫాల్ డి) ఏదీకాదు
సమాధానం: సి
వివరణ: సిక్కిం రాష్ట్ర రాజధాని గాంగ్‌టక్. అలాగే మణిపూర్ రాజధాని ఇంఫాల్

8. **క్యాలెండర్ : తేదీలు :: నిఘంటువులు : ------**
ఎ) భాష బి) వాక్యాలు సి) పదాలు డి) ఏదీకాదు
సమాధానం: సి
వివరణ: క్యాలెండర్‌లో తేదీలు ఉంటాయి. అలాగే నిఘంటువులో పదాలు ఉంటాయి

9. **కిలోగ్రాం : క్వింటాల్ :: పైసా : ------**
ఎ) రూపాయి బి) నాణెం సి) సంపద డి) ఏదీకాదు
సమాధానం: ఎ
వివరణ: వంద కిలోగ్రామ్‌లు ఒక క్వింటాల్. అలాగే వంద పైసలు అంటే ఒక రూపాయి.

10. **సముద్రగుప్తుడు: ఇండియన్ నెపోలియన్ :: కాళిదాసు : ------**
ఎ) ఇండియన్ ఐన్‌స్టీన్
బి) ఇండియన్ మాఖియ వెల్లి
సి) ఇండియన్ షేక్స్‌పియర్ డి) ఏదీకాదు
సమాధానం: సి
వివరణ: సముద్ర గుప్తుని బిరుదు ఇండియన్ నెపోలియన్ అలాగే కాళిదాసు బిరుదు ఇండియన్ షేక్స్పియర్

11. **నిరక్షరాస్యత : విద్య :: వరద : -------**
ఎ) వంతెన బి) సముద్రం సి) ఆనకట్ట డి) ఏదీకాదు
సమాధానం: సి
వివరణ: నిరక్షరాస్యత తొలగాలంటే విద్యావంతులు కావాలి. అదేవిధంగా వరదల నుంచి రక్షణకై ఆనకట్టలు నిర్మించాలి.

12. **ప్రోటీన్స్: పెరుగుదల:: కార్బోహైడ్రేట్స్: ------**
ఎ) శక్తి బి) బలం సి) వ్యాధి డి) ఏదీకాదు
సమాధానం: ఎ
వివరణ: పెరుగుదలకు ప్రోటీన్స్, తక్షణ శక్తికి కార్బోహైడ్రేట్స్ ఉపయోగపడతాయి.



Panditi Meenakshi Pavan
Senior Faculty

Competitive Exams Special

మోడల్ - 2

వర్ణమాల అక్షరాలతో పోలిక పరీక్ష

ఈ విభాగానికి సంబంధించిన ప్రశ్నల్లో వర్ణమాల అక్షరాల సమూహాన్ని ఇచ్చి దానిని ఒక క్రమ పద్ధతిలో కొత్త అక్షరాలుగా మారుస్తారు. అంతేకాక మరో వర్ణమాల అక్షరాల సమూహాన్ని ఇస్తారు. అభ్యర్థి మొదటి వర్ణమాల అక్షరాల సమూహం ఏ పద్ధతిలో మార్చారో పరిశీలించి ఇచ్చిన మరో వర్ణమాల అక్షరాల సమూహాన్ని అదే పద్ధతిలో మార్చి రాయాలి.

ఈ మోడల్‌కు సంబంధించిన ప్రశ్నలకు త్వరగా సమాధానం గుర్తించాలంటే వర్ణమాల అక్షరాల సవ్యదిశ, అపసవ్యదిశ సంఖ్యలు తెలిసి ఉండటం చాలా అవసరం.

సవ్యదిశ వర్ణమాల - సంఖ్యలు

1	2	3	4	5	6	7	8	9	10	11	12	13	14
A	B	C	D	E	F	G	H	I	J	K	L	M	N
15	16	17	18	19	20	21	22	23	24	25	26		
O	P	Q	R	S	T	U	V	W	X	Y	Z		

అపసవ్యదిశ వర్ణమాల - సంఖ్యలు

1	2	3	4	5	6	7	8	9	10	11	12	13	14
Z	Y	X	W	V	U	T	S	R	Q	P	O	N	M
15	16	17	18	19	20	21	22	23	24	25	26		
L	K	J	I	H	G	F	E	D	C	B	A		

1. **ADG: CFI :: MPS: ----------**
ఎ) PRU బి) OSU సి) ORU డి) ఏదీకాదు
సమాధానం: సి
వివరణ: ఈ ప్రశ్నలో అక్షరాలు +2 సిద్ధాంతాన్ని అనుసరించింది. ADG ని CFI గా రాశారు. అంటే A మొదటి అక్షరం C(A + 2 = C) మూడో అక్షరం
D నాలుగో అక్షరం, F ఆరో అక్షరం (D + 2 = F)
G ఏడో అక్షరం, I తొమ్మిదో అక్షరం (G + 2 = I)
అలాగే
M పదమూడో అక్షరం, O పదిహేనో అక్షరం (M + 2 = O)
P పదహారో అక్షరం, R పద్దెనిమిదో అక్షరం (P + 2 = R)
S పంతొమ్మిదో అక్షరం, U ఇరవై ఒకటో అక్షరం(S + 2 = U)
కాబట్టి సమాధానం ORU అవుతుంది

2. **FDB: HFD :: NLJ : ------------**
ఎ) KLN బి) PNL సి) QNK డి) ఏదీకాదు
సమాధానం: బి

6	4	2		4	12	10
F	D	B		N	L	J
+2	+2	+2	అలాగే	+2	+2	+2
H	F	D		P	N	L
8	6	4		16	14	12

3. **FAME: JEQI :: LOVE: -------**
ఎ) PSZI బి) PRYK సి) PSXJ డి) ఏదీకాదు
సమాధానం: ఎ
వివరణ:

6	1	13	5	12	15	22	5
F	A	M	E	L	O	V	E
+4	+4	+4	+4	+4	+4	+4	+4
J	E	Q	I	P	S	Z	I
10	5	17	9	16	19	26	9

4. **JOY: MQZ :: KNR : -----------**
ఎ) MMR బి)NPS సి) LMS డి) ఏదీకాదు
సమాధానం: బి
వివరణ:

10	15	25	11	14	18
J	O	Y	K	N	R
+3	+2	+1	+3	+2	+1
M	Q	Z	N	P	S
13	17	26	14	16	19

5. **KIG : MMM :: MLK : ----------**
ఎ) QRP బి) PQR సి) OPQ డి) ఏదీకాదు
సమాధానం: సి

11	9	7	13	12	11
K	I	G	M	L	K
+2	+4	+6	+2	+4	+6
M	M	M	O	P	Q
13	13	13	15	16	17

6. **HEN : FCL :: IHG: ----------**
ఎ) GFE బి) EFG సి) FGE డి) ఏదీకాదు
సమాధానం: ఎ
వివరణ:

8	5	14	9	8	7
H	E	N	I	H	G
-2	-2	-2	-2	-2	-2
F	C	L	G	F	E
6	3	12	7	6	5

7. **FENR: DILV :: SALT : ------------**
ఎ)PEJY బి) QFJV సి) QEJY డి) QEJX
సమాధానం: డి

6	5	14	18	19	1	12	20
-2	+4	-2	+4	-2	+4	-2	+4
D	I	L	V	Q	E	J	X
4	9	12	22	17	5	10	24

8. **TRK: QPJ :: NKF : ---------**
ఎ) KIE బి) KJF సి) JJE డి) ఏదీకాదు
సమాధానం: ఎ
వివరణ:

20	18	11	14	11	6
T	R	K	N	K	F
-3	-2	-1	-3	-2	-1
Q	P	J	K	I	E
17	16	10	11	9	5

9. **BOLD: CQOH :: KITE : ----------**
ఎ) LWKJ బి) LKWI సి)KLXJ డి) ఏదీకాదు
సమాధానం: బి
వివరణ:

2	15	12	4	11	9	20	5
B	O	L	D	K	I	T	E
+1	+2	+3	+4	+1	+2	+3	+4
C	Q	O	H	L	K	W	I
3	17	15	8	12	11	23	9

10. **MNR: GJP :: KPT : ---------**
ఎ) ELR బి) EJP సి) DJP డి) ఏదీకాదు
సమాధానం: ఎ
వివరణ:

13	14	18	11	16	20
M	N	R	K	P	T
-6	-4	-2	-6	-4	-2
G	J	P	E	L	R
7	10	16	5	12	18

11. **NF: SK :: GJ : ----------**
ఎ) NP బి) PQ సి) LO డి) ఏదీకాదు
సమాధానం: సి
వివరణ: N పద్నాలుగో అక్షరం, S పంతొమ్మిదో అక్షరం (N + 5 = S)
F ఆరో అక్షరం, K పదకొండో అక్షరం (F + 5 = K)
G ఏడో అక్షరం, L పన్నెండో అక్షరం (G + 5 = L)
J పదో అక్షరం, O పదిహేనో అక్షరం (J + 5 = O)
కాబట్టి LO సమాధానం అవుతుంది

12. **RKNI : NHLH :: KIND : ---------**
ఎ) GFED బి) GFLC సి) JFEC డి) ఏదీకాదు
సమాధానం: బి

18	11	14	9	11	9	14	4
R	K	N	I	K	I	N	D
-4	-3	-2	-1	-4	-3	-2	-1
N	H	L	H	G	F	L	C
14	8	12	8	7	6	12	3

13. **NRKI : JUIJ :: TFNK : ---------**
ఎ) IUJJ బి) LIPL సి) PILL డి) ఏదీకాదు
సమాధానం: సి
వివరణ:

14	18	11	9	20	6	14	11
N	R	K	I	T	F	N	K
-4	+3	-2	+1	-4	+3	-2	+1
J	U	I	J	P	I	L	L
10	21	9	10	16	9	12	12

JOBS ఉద్యోగాలు

యుఐఐసిఎల్

యునైటెడ్ ఇండియా ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్ (యుఐఐసిఎల్)- అసిస్టెంట్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 696
అర్హత: జూన్ 30 నాటికి డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి. ప్రాంతీయ భాషల్లో ప్రావీణ్యం ఉండాలి.
వయసు: 18 నుంచి 28 ఏళ్ల మధ్య ఉండాలి
వేతనం: నెలకు రూ.23,000
ఎంపిక: ప్రిలిమ్స్ టెస్ట్, మెయిన్ ఎగ్జామ్ ద్వారా
ప్రిలిమ్స్ టెస్ట్: సెప్టెంబరు 22న
మెయిన్ ఎగ్జామ్: అక్టోబరు 23న
దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం: ఆగస్టు 14 నుంచి
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 28
వెబ్‌సైట్: www.uiic.co.in

ఒఐసిఎల్

ఓరియంటల్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్(ఒఐసిఎల్)- **అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. **మొత్తం ఖాళీలు:** 300
పోస్టులు - ఖాళీలు: అకౌంటెంట్స్ 20, యాక్చురీస్ 2, జనరలిస్ట్స్ 223, లీగల్ 30, ఆటోమొబైల్ ఇంజనీర్స్ 15, మెడికల్ ఆఫీసర్స్ 10.
వయసు: 18 నుంచి 42 ఏళ్ల మధ్య ఉండాలి
ఎంపిక: రాత పరీక్ష, పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా
రాత పరీక్ష: అక్టోబరు 22న
దరఖాస్తు ఫీజు: రూ.600
దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం: ఆగస్టు 18 నుంచి
దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 15
వెబ్‌సైట్: www.orientalinsurance.org.in/Career.jsp

బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర

బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర - సెక్యూరిటీ ఆఫీసర్ (మేనేజర్) పోస్టుల భర్తీకి ప్రకటన విడుదల చేసింది
ఖాళీలు: 13
అర్హత: డిగ్రీ లేదా తత్సమాన పరీక్ష ఉత్తీర్ణులై ఉండాలి. ఆర్మీ/ నేవీ/ ఎయిర్‌ఫోర్స్/ పారా మిలిటరీ/ పోలీస్ విభాగాల్లో కనీసం ఐదేళ్ల అనుభవం + కంప్యూటర్ పరిజ్ఞానం ఉండాలి. **వయసు:** 25 - 40 ఏళ్ల మధ్య
వేతనం: రూ.31,705 నుంచి రూ.45,950 వరకు
ఎంపిక: షార్ట్ లిస్టింగ్, గ్రూప్ డిస్కషన్, పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా
ప్రొబెషన్: రెండేళ్లు **దరఖాస్తు ఫీజు:** రూ.600
ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం: ఆగస్టు 12 నుంచి
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 2
దరఖాస్తు హార్డ్‌కాపీ చేరేందుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 12
వెబ్‌సైట్: www.bankofmaharashtra.in

భారతదేశ మొట్టమొదటి గవర్నర్ జనరల్?

పోటీ పరీక్షల ప్రత్యేకం

ఇండియన్ పాలిటీ



తాళ్లపెల్లి సదయ్య
రామప్ప అకాడమీ
హన్మకొండ

భారత రాజ్యాంగం- చట్టాలు

1. ఈస్టిండియా కంపెనీ స్థాపన?
1) 1600 డిసెంబరు 28 2) 1600 డిసెంబరు 29
3) 1600 డిసెంబరు 30 4) 1600 డిసెంబరు 31

2. కలెక్టర్ పదవిని ఎప్పుడు సృష్టించారు?
1) 1770 2) 1771 3) 1772 4) 1773


3. మొట్టమొదటి గవర్నర్ జనరల్ ఆఫ్ బెంగాల్?
1) వారన్ హేస్టింగ్స్ 2) రాబర్ట్ క్లైవ్
3) మన్రో 4) ఎవరూ కాదు

4. బెంగాల్ గవర్నర్ పదవిని బెంగాల్ గవర్నర్ జనరల్‌గా మార్చిన చట్టం?
1) మొదటి చార్టర్ చట్టం - 1793
2) రెండో చార్టర్ చట్టం - 1813
3) మూడో చార్టర్ చట్టం - 1883
4) రెగ్యులేటింగ్ చట్టం - 1773

